

రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ ప్రభుత్వం

**మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్**

- బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా
- పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా
- ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించడానికి
- కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

CHILD LINE 1098
NIGHT & DAY
24 HOUR NATIONAL HELPLINE

**1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# జాబిలి - 2

# తెలుగు వాచకం

## రెండో తరగతి

(తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు)



Free

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

**పిల్లలూ!**

**కింది బొమ్మలు చూడండి. పాఠంలో అవి ఉన్నచోట సూచించిన విధంగా చేయండి.**



**పాఠం**
పాఠం వినాలి. అర్థం కాకుంటే అడగాలి. తెలుసుకోవాలి.



**వినండి - మాట్లాడండి**
మీరు స్వేచ్ఛగా మాట్లాడాలి.



**చదువండి**
చదువాలి. అర్థం చేసుకోవాలి. చెప్పాలి. రాయాలి.



**రాయండి**
చూసి రాయాలి లేదా సొంతంగా రాయాలి.




**సృజనాత్మకత**
బొమ్మలు గీయాలి. రంగులు వేయాలి. వాటి గురించి రాయాలి.



**చదువు - ఆనందించు**
బొమ్మలు చూడాలి. కథ ఊహించాలి. కథ చదువాలి. కథ చెప్పాలి.

## దొరికిన వస్తువు




**విలువలు** — **దొరికిన వస్తువు**

**ఉపాధ్యాయునికి సూచనలు :**

**విద్యార్థులతో చర్చించండి :**

1. పిల్లలు పొరపాటున ఎవరి వస్తువులైనా తీసుకుంటే ఏం చెయ్యాలో చెప్పండి.
2. తీసుకున్న వస్తువు తిరిగి ఎందుకు ఇచ్చెయ్యాలో వివరించండి.
3. మంచితనం ఎంత గొప్పదో వివరించండి.

**ఆశించిన మార్పులు :**

1. ఎవరి వస్తువులూ పొరపాటుగా కూడా తీసుకోరు.
2. దొరికిన వస్తువులను జాగ్రత్తగా అప్పగిస్తారు.
3. వస్తువు ఎవరిదో వారు దాన్ని చూసి ఎంత ఆనందిస్తారో తెలుసుకుంటారు.

SCERT TELANGANA

# జాబిలి – 2

# తెలుగు వాచకం (తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు)

## రెండో తరగతి

### సంపాదకులు

**సువర్ణ వినాయక్**
కో– ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక,
పాఠ్య పుస్తక విభాగం.
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**దేశపతి శ్రీనివాస్**
కవి, గాయకుడు, ప్రత్యేక అధికారి,
ముఖ్యమంత్రి కార్యాలయం,
తెలంగాణ రాష్ట్రం,
హైదరాబాద్.

**ఆచార్య బన్న అయిలయ్య**
తెలుగుశాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం,
వరంగల్లు

**డా॥ దహాగాం సాంబమూర్తి**
విశ్రాంత ప్రధానాచార్యుడు,
ప్రభుత్వ ఉపాధ్యాయవిద్యా కళాశాల,
వరంగల్లు

**డా॥ ఎస్. రఘు**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

**డా॥ పత్తిపాక మోహన్**
సహాయ సంపాదకుడు,
(తెలుగు విభాగం)
కార్యక్రమాధికారి,
ఎన్.బి.టి., ఇండియా,
హైదరాబాద్.

### విషయ నిపుణులు

**డా॥ నన్నూరు ఉపేందర్ రెడ్డి**
విశ్రాంత ఆచార్యుడు, సలహాదారు
పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ, హైదరాబాద్.

**డా॥ ఎమ్. భూపాల్**
బాల సాహితీవేత్త,
అంబర్‌పేట, హైదరాబాద్.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**ఎస్. జగన్నాథరెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాదు.

**కె. కృష్ణమోహన్‌రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక
పాఠ్యపుస్తక విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాదు.

**బి. సుధాకర్**
సంచాలకులు
ప్రభుత్వ పాఠ్యపుస్తక
ముద్రణాలయం,
తెలంగాణ, హైదరాబాదు.



విద్య వల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్.**

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

**నా తెలంగాణ కోటి రత్నాల వీణ**

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019–20

© Government of Telangana, Hyderabad

*First Published 2015*
*New Impression 2016, 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

ఎన్నో పోరాటాల ఫలితంగా మనం కోరుకున్న తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఆవిర్భవించింది. మన రాష్ట్రంలో మన సంస్కృతితో కూడిన పాఠ్యపుస్తకాల ఆధారంగా మన పిల్లలు నేర్చుకోవాలి. మన సంస్కృతి, మన చరిత్ర, మన గొప్పతనం గురించి పిల్లలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠాలను నిర్ణయించడానికి కమిటీని నియమించింది. కమిటీ సభ్యులు ప్రస్తుతం ఉన్న పాఠ్యపుస్తకాన్ని సమీక్షించి తెలంగాణ ముద్ర ఉండేలా వాచకాన్ని రూపొందించారు. తెలంగాణ రాష్ట్రంలో మన పిల్లల కోసం రూపొందిన తొలి వాచకం ఇది.

పిల్లలందరికీ జన్మత: భాషను నేర్చుకునే సామర్థ్యం ఉందని భాషాశాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా నిరూపించారు. తమ పరిసరాలలో అర్థవంతమైన సందర్భోచిత సన్నివేశాలలో పాల్గొనడం ద్వారా తమకున్న సామర్థ్యాన్ని వినియోగించుకొని పిల్లలందరు భాషను అత్యంత సహజంగా, సులువుగా అలవరుచుకుంటున్నారు. ఏ భాషకయినా సంక్లిష్టమైన నియమాలు, కట్టుబాట్లు ఉంటాయి. పాఠశాలకు రాకముందే పిల్లలు భాషను ఎంతో సులువుగా గ్రహించి సందర్భోచితంగా వినియోగిస్తున్నారు. బడిలో చేరకముందే, భాషను వినియోగించే సామర్థ్యం కలిగిన పిల్లలు బడిలో చేరిన తర్వాత భాషాభ్యసనంలో వెనకబడుతూ ఉండటం గురించి ఆలోచించాలి.

ఆశించిన విధంగా పిల్లలందరు భాషాభివృద్ధి సాధించాలంటే, ఉపాధ్యాయులు అర్థవంతమైన సన్నివేశాలను కల్పించి సందర్భోచితంగా భాషను నేర్చుకునేటట్లు చేయాలి. దానితోపాటు పిల్లలందరు పాల్గొనేలా, భయరహితమైన, స్వేచ్ఛాపూరిత వాతావరణాన్ని కల్పించాలి. వివిధ రకాల సన్నివేశాలు, భాషావ్యవహార రూపాలు ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఇందుకు దోహదపడే అంశాలు పాఠ్యపుస్తకాల్లో చోటు చేసుకోవాలి.

ఎన్.సి.ఎఫ్ – 2005, ఆర్.టి.ఇ – 2009 కూడ ఈ అంశాలనే ప్రస్తావించాయి. వీటి ఆధారంగా రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ ఆధ్వర్యంలో ఈ తెలుగు వాచకాన్ని రూపొందించారు. ఈ వాచకాన్ని పదపద్ధతిలో, ఆకర్షణీయ చిత్రాలతో ఆసక్తి, ఆలోచనలను రేకెత్తించే విధంగా, అర్థవంతమైన కృత్యాలతో రూపొందించారు. ప్రతి పాఠ్యాంశం ఒక సన్నివేశ చిత్రంతో మొదలవుతుంది. దీన్ని అనుసరించి ఒక అభినయ గేయం/కథ/పాట/సంభాషణ ఉన్నది. పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడడానికి, పదాలు – అక్షరాలు గుర్తించి చదువడానికి, రాయడానికి తగిన అభ్యాసాలు ఉన్నాయి. గేయపంక్తులు పొడిగించడం, బొమ్మలు గీయడం, రంగులు వేయడం, భాషాక్రీడలు, పదజాలాభివృద్ధి, సృజనాత్మక వ్యక్తీకరణ కోసం కూడా కృత్యాలు ఉన్నాయి. వీటిని తగిన సామాగ్రితో ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి. వివిధ నేపథ్యాలు ఉన్న పిల్లలు స్వేచ్ఛగా తమ భాషలోనే మాట్లాడేలా ప్రోత్సహిస్తూ తెలుగు భాషపై పట్టు సాధించేలా చూడాలి.

వాచకంలోని తొలి ఐదు పాఠాలు పిల్లలందరూ సరళ, గుణింత పదాలు చదువడం, రాయడం నేర్పడం, పునశ్చరణ కోసం బతుకమ్మ నేపథ్యంతో చేర్చారు. అట్లాగే మిగతా పాఠాలు కూడా తెలంగాణ సంస్కృతితో ముడిపడి ఉన్న వాటిని ఎంపిక చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో నూతన దిశగా పాఠ్యపుస్తకాలను రూపొందించే క్రమంలో ఇది తొలి అడుగు. పాఠ్యపుస్తక వినియోగాన్ని గురించి ఉపాధ్యాయులకు సూచనలను కూడా చేర్చారు. వీటిని అమలుపరచాలి. తద్వారా పిల్లలందరూ వినడం, ఆలోచించి మాట్లాడటం, ధారాళంగా చదువడం, అర్థంచేసుకొని సొంత మాటల్లో చెప్పడం, పదజాలాన్ని సందర్భోచితంగా వినియోగించడం, స్వీయరచన, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి భాషా సామర్థ్యాలను సాధించేలా చూడాలి. ఇందుకోసం పాఠ్యపుస్తకంతో పాటు పాఠశాల గ్రంథాలయ పుస్తకాలు, అదనపు పఠన సామాగ్రిని కూడా వినియోగించాలి. విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి ప్రతి ఒక్కరు చదువడం, రాయడం వంటి సామర్థ్యాలు సాధించేలా చూడాలి.

పాఠ్య పుస్తక రూపకల్పనకు సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించిన **తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారికి, పాఠశాల విద్యాశాఖ మంత్రి శ్రీ కడియం శ్రీహరి గారికి, పూర్వ విద్యాశాఖ మంత్రి శ్రీ జగదీశ్ రెడ్డి గారికి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి రంజీవ్.ఆర్.ఆచార్య గారికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా॥ కె.వి. రమణాచారి గారికి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీ టి.చిరంజీవులు గారికి ధన్యవాదాలు.** దీని రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విషయ నిపుణులు, కమిటీ సభ్యులు, చిత్రకారులకు, (డి.టి.పి.) లే-అవుట్ చేసిన వారికి, పాఠ్య ప్రణాళికా విభాగ సభ్యులకు అభినందనలు.

తెలంగాణలో వస్తున్న తొలి వాచకం కాబట్టి విజ్ఞులు, విద్యావేత్తలు తమ సలహాలు సూచనలు ఎస్.సి. ఇ. ఆర్.టి.కి అందజేయవచ్చు. వీటిని పరిశీలించి మలి ముద్రణలో తగిన చర్యలు చేపడుతుంది. ఈ వాచకం పిల్లలలో భాషా సామర్థ్యాలను పెంపొందించుటకు తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

సంచాలకులు

తేది: 31-01-2015
స్థలం : హైదరాబాద్.

రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం
వందేమాతరం
సుజలాం సుఫలాం
మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం
వందేమాతరం
శుభ్రజ్యోత్స్న పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం

## జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్యవిధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధితరంగ !
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళ దాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !!

## ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహు విధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వ కారణం.
దీనికి అర్హత సాధించడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరినీ గౌరవిస్తాను.
ప్రతి వారితోనూ మర్యాదగా నడుచుకుంటాను.
జంతువుల పట్ల దయతో ఉంటాను.
నా దేశం పట్ల, నా ప్రజల పట్ల సేవా నిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- పిల్లలు వినడం, ఆలోచించి మాట్లాడడం, ధారాళంగా చదువడం, అర్థంచేసుకొని సొంతమాటల్లో చెప్పడం, భావాన్ని గ్రహించడం, స్వీయరచన, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి సామర్థ్యాలు సాధించడానికి వీలుగా తెలుగు పాఠ్యపుస్తకాలను రూపొందించారు.
- ఈ పాఠ్యపుస్తకాన్ని 160 పని దినాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు. సగటున ఒక పాఠానికి 8 పీరియడ్లు అవసరమవుతాయి.
- పాఠంలోని చిత్రం గురించి మాట్లాడించడం, అభినయగేయాన్ని చెప్పడం, అభినయం చేయించడం, దాంట్లోని వాక్యాలు, కీలకపదాన్ని గుర్తింపచేయడం వంటి అంశాలకు 3 పీరియడ్లు వినియోగించుకోవాలి.
- మిగతా 5 పీరియడ్లను వినడం, మాట్లాడటం, ధారాళంగా చదువడం, రాయడం, సృజనాత్మకతకు చెందిన అభ్యాసాలను పిల్లలతో చేయించడానికి వినియోగించుకోవాలి. వీటిలో వినడం – మాట్లాడడానికి 1 పీరియడ్, చదువడానికి 1 పీరియడ్, రాయడానికి 2 పీరియడ్లు, సృజనాత్మకతకు 1 పీరియడ్‌ను వినియోగించుకోవాలి.
- 1 పీరియడ్ అనగా 90 నిమిషాలు. దీంట్లో మొదటి 45 నిమిషాలు నల్లబల్ల, వర్ణమాల, గుణింతాల చార్టు ఉపయోగించి పిల్లలకు పూర్తి తరగతిలో అవగాహన కల్పించాలి. రెండవ 45 నిమిషాలలో పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను పిల్లలు సొంతంగా రాసేలా చూడాలి. వీటిని సరిదిద్దాలి.
- ప్రతి పాఠం చిత్రంతో కూడిన సన్నివేశం, గేయం, కథ, సంభాషణలతో ప్రారంభమవుతుంది.
- పాఠాన్ని ప్రారంభించే ముందు చిత్రం ఆధారంగా పిల్లల చేత మాట్లాడించాలి. ఆలోచింపచేసే ప్రశ్నలు అడగాలి.
- ఆ తర్వాత పాఠాన్ని బోధించాలి. గేయాలను చెప్పడానికి ముందుగానే గేయాన్ని చార్టుమీద లేదా బోర్డు మీద రాయాలి. ఉపాధ్యాయులు చదివి వినిపించాలి. పిల్లల చేత పలికించాలి. అభినయంతో పాడేలా అభ్యాసం చేయించాలి.
- పాఠంలోని కీలక పదంలో ఉన్న అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టులలో గుర్తింపజేయాలి.
- వినడం, మాట్లాడడం వంటి కృత్యాలను పూర్తి తరగతి గది కృత్యంగా నిర్వహించాలి. అందరు పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడేలా ప్రోత్సహించాలి. చదువడం, రాయడం అభ్యాసాలను జట్టు కృత్యాలుగా నిర్వహించాలి.
- తెలుగు పాఠ్యపుస్తకంతో పాటు తప్పనిసరిగా పిల్లల వద్ద ఒక నోటుబుక్ కూడా ఉండాలి. ప్రతిరోజు పిల్లల చేత పదాలు రాయించాలి. ఉక్తలేఖనం చెప్పాలి. పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను పిల్లలు సొంతంగా బడిలోనే రాసేలా చూడాలి.
- ఈ పాఠ్యపుస్తకం పదపద్ధతిలో రూపొందించినందువల్ల దృశ్యంతో కూడిన పదాలకు సంబంధించిన పాఠాలు ఉంటాయి. కాబట్టి వర్ణమాల లేదా గుణింతాలు,ఒత్తులను క్రమంలో పరిచయం చేయలేదు. సందర్భోచితంగా అర్థవంతమైన ప్రక్రియ ద్వారా పరిచయం చేయడం జరిగింది.
- పాఠ్యపుస్తకం ద్వారా వీలైనన్ని ఎక్కువ పదాలు పరిచయం చేయడానికి బదులు నిత్యజీవితంలో వినియోగించే పదాల ఆధారంగా చదువడం, రాయడం కోసం అభ్యాసాలు ఉన్నవి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదజాల నిర్మాణం చేసేలా, వినియోగించేలా అభ్యాసాలు ఉన్నవి.
- ఒకటో తరగతి పూర్తయ్యేసరికి పిల్లలు సరళపదాలు, గుణింతపదాలు చదువడం, రాయడం చేయగలుగుతారు. రెండో తరగతిలో వీటి పున:శ్చరణతో ప్రారంభించి, ద్విత్వాలు, సంయుక్తాక్షర పదాలు చదువడం, రాయడం చేయగలిగేలా పాఠ్యపుస్తకాలు రూపొందించారు. వీటి లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- వాచకం ప్రారంభంలో బతుకమ్మ నేపథ్యంతో 5 పాఠాలు ఉన్నవి. ఇవి పున:శ్చరణ పాఠాలు. అంటే సరళ, గుణింతపదాలు నేర్పడానికి మరియు పున:శ్చరణ కోసం ఉద్దేశించినవి. వీటిని జూన్, జూలై మాసాలలో పూర్తిచేయాలి.
- పాఠశాలలకు సరఫరా చేసిన బాలసాహిత్యం, వాన చినుకులు, కథావాచకాలు, కథల కార్డుల వంటివాటిని అదనపు పఠన సామాగ్రిగా వినియోగించాలి.
- సిలబస్ పూర్తి కావడమంటే పాఠాలు పూర్తి చేయడం మాత్రమే కాదు. పాఠం ఆధారంగా సామర్థ్యాలు సాధించడం కాబట్టి యాంత్రికంగా పాఠాలు పూర్తి చేయడం కన్న సామర్థ్యాలు సాధించడంపై దృష్టి పెట్టాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019–20

SCERT TELANGANA

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

## I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం

- పరిచితమైన కథలు, గేయాలు, పాటలు, సంభాషణలు విని అర్థంచేసుకోవాలి.
- విన్న అంశం గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ? వంటి ప్రశ్నలకు జవాబులు చెప్పగలగాలి..
- సూచనలు విని అర్థంచేసుకొని ఆ ప్రకారం చేయగలగాలి.
- వింటున్నప్పుడు అక్షరాల మధ్య ధ్వని భేదాలు గుర్తించగలగాలి.
- తెలిసిన, చూసిన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి.
- చిత్రాల ఆధారంగా మాట్లాడగలగాలి. అనగా ఎవరున్నారు? ఏం జరుగుతున్నది? ఏం చేస్తున్నారు? వంటి అంశాలు చెప్పగలగాలి.
- తెలిసిన కథలను సొంతమాటల్లో చెప్పగలగాలి.
- గేయాలు, పాటలు, పద్యాలు రాగంతో, భావంతో పాడగలగాలి.
- వర్ణమాల, గుణింతాక్షర, ద్విత్వ, సంయుక్త పదాలు స్పష్టమైన ఉచ్చారణతో పలుకగలగాలి.

## II. ధారాళంగా చదువడం, అర్థంచేసుకొని చెప్పడం

- గేయాలు, పాటలు, కథలు, సంభాషణలు, పొడుపుకథలు వంటి వాటిలో వాక్యాలు గుర్తించగలగాలి.
- ఇచ్చిన అంశంలోని కీలకపదాలు, ఒత్తుపదాలు, వాటిలోని అక్షరాలు, ఒత్తులు గుర్తించగలగాలి.
- పదాలలోని అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టులో గుర్తించగలగాలి.
- సరళపదాలు, గుణింత పదాలు, ద్విత్వపదాలు, సంయుక్తపదాలు, వాక్యాలు సరిచేసి చదువడం వంటివి చేయగలగాలి.
- లోపించిన ఒత్తులను సరైనచోట ఉంచి రాయగలగాలి.

## III. రాయడం

- నేర్చుకున్న అక్షరాలు ఉపయోగించి సొంతంగా పదాలు రాయగలగాలి.
- సరళపదాలు, గుణింత పదాలు, ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు రాయగలగాలి.
- బొమ్మల ఆధారంగా పదాలు, వాక్యాలు రాయగలగాలి.
- పదాలు, వాక్యాలు తప్పులేకుండా, అందంగా రాయగలగాలి.
- ఉక్తలేఖనం రాయగలగాలి.
- పట్టిక ఆధారంగా పదాలు రాయగలగాలి. తెలిసిన పదాలు రాయగలగాలి.
  ఉదా॥ పక్షులు, జంతువులు, కుటుంబ సభ్యుల పేర్లు, కూరగాయలు, పండ్లు, పూలు... మొదలైనవి.
- చిన్న చిన్న వాక్యాలు సొంతంగా రాయగలగాలి.

## IV. సృజనాత్మకత

- గేయాలను అభినయంతో పాడగలగాలి.
- గేయాన్ని పొడిగించగలగాలి.
- చిత్రం గీసి దాని గురించి రాయగలగాలి.
- సంభాషణను రాయగలగాలి.
- చిత్రం ఆధారంగా కథను ఊహించి చెప్పగలగాలి, రాయగలగాలి.

SCERT TELANGANA

# పాఠ్యపుస్తక సమీక్ష మరియు అభివృద్ధి కమిటీ సభ్యులు

## విశ్వవిద్యాలయ స్థాయి

**ఆచార్య రవ్వా శ్రీహరి,** విశ్రాంత ఉపకులపతి, ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
**ఆచార్య ఎన్. గోపి,** విశ్రాంత ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య,** విశ్రాంత ఆచార్యుడు, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**ఆచార్య ఎస్. వి. రామారావు,** విశ్రాంత ఆచార్యుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.
**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ ఎన్. రజని,** తెలుగు విభాగాధిపతి, డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
**డా॥ జి. బాలశ్రీనివాస మూర్తి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్.

## విద్యావేత్తలు, విషయ నిపుణులు

**డా॥ చుక్కా రామయ్య,** విద్యావేత్త, హైదరాబాద్.
**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్ జిల్లా.
**డా॥ నందిని సిధారెడ్డి,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధిపేట, మెదక్ జిల్లా.
**డా॥ నలిమెల భాస్కర్,** విశ్రాంత ఉపన్యాసకుడు, ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల, కరీంనగర్ జిల్లా.
**డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చండూరు, నల్లగొండ జిల్లా.
**డా॥ ముదిగంటి సుజాతారెడ్డి,** విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్.బి.వి.ఆర్.ఆర్. మహిళా కళాశాల, హైదరాబాద్.
**వేణు సంకోజు,** విశ్రాంత ఉపన్యాసకుడు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ జిల్లా.
**దేశపతి శ్రీనివాస్,** ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.
**నన్నూరు ఉపేందర్ రెడ్డి,** సలహాదారు, విద్యా సంస్కరణలు, పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్, తెలంగాణ.
**కె. కృష్ణమోహన్ రావు,** ప్రొఫెసర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**ఎమ్. దీపిక, ఉపన్యాసకురాలు,** విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**కె. రాజేందర్ రెడ్డి,** కో-ఆర్డినేటర్, విద్యా ప్రణాళిక విభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.
**తల్లావజ్ఝల మహేశ్‌బాబు,** ఉపన్యాసకుడు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ, నిజామాబాద్ జిల్లా.

## క్షేత్ర స్థాయి

**పల్లెర్ల రామమోహన రావు,** ఎస్.ఎ. (తెలుగు) జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.
**వి. చెన్నయ్య,** ఎస్.ఎ. (తెలుగు) జి.ప.ఉ.పా., జగద్గిరి నగర్, రంగారెడ్డి జిల్లా.
**వొజ్ఝల శరత్‌బాబు,** తె.పం., ప్ర.ఉ.పా., సీతాఫల్‌మండి, హైదరాబాద్.
**అవుసుల భానుప్రకాశ్,** ఎస్.ఎ. (తెలుగు) జి.ప.ఉ.పా., లోనికలాన్, మెదక్ జిల్లా.
**కందాడై రంగరాజు,** ఎస్.ఎ. తె.పం., జి.ప.ఉ.పా. రంగాపురం, రంగారెడ్డి జిల్లా.
**ఎల్. మృత్యుంజయ ప్రసాద్,** తె.పం., ప్ర.ఉ.పా., హిమాయత్‌నగర్, సి.పి.ఎల్., అంబర్‌పేట. హైదరాబాద్.
**పల్లి మాధవి,** తె.పం., భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల, జూబ్లీహిల్స్, హైదరాబాద్.

SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**డా॥ గట్టు త్రివేణి,** తెలుగు పండితులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నూరు,
ఆదిలాబాద్.

**బెజ్జారపు వినోద్‌కుమార్,** ఎస్.ఏ.,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
గాగిల్లాపూర్, బెజ్జంకి, కరీంనగర్.

**పసుల ప్రతాప్,** ఉపాధ్యాయుడు,
ప్రాథమిక పాఠశాల, గిమ్మ, జైనథ్, ఆదిలాబాద్.

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,
తిరుమలగిరి (విలేజ్) , హైదరాబాద్.

**కళాశికం ఉపేందర్ రావు,** ఉపాధ్యాయుడు,
ప్రాథమిక పాఠశాల, పీర్యా తండా, తుర్కపల్లి (మం), నల్లగొండ.

**వేముగంటి మురళీకృష్ణమాచారి,** తెలుగు పండితుడు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొల్లూరు, మెదక్.

**కోండ్రు ఉదయ్ కుమార్,** ఉపాధ్యాయుడు,
ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సబ్జిమండి-2,
ఆసిఫ్‌నగర్-1, హైదరాబాద్.

**కోట వెంకటేశ్వర్లు,** ఉపాధ్యాయుడు,
ప్రాథమిక పాఠశాల, తిరుమలాయపల్లి, రాయపర్తి, వరంగల్.

**పురిమళ్ల సునంద,** ఉపాధ్యాయిని,
ప్రాథమిక ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, ముదిగొండ, ఖమ్మం.

**పల్లి మాధవి,** తెలుగు పండితులు,
భారతీయ విద్యాభవన్, ఆత్మకూరి రామారావు పాఠశాల,
హైదరాబాద్.

**డా॥ బందారు సుజాతాశేఖర్,** ఎస్.ఏ.,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొజ్జ, నారాయణపురం, నల్లగొండ.

**ఊరడిగాళ్ళ బుగ్గమ్మ,** తెలుగు పండితులు,
ప్రాథమిక ఉన్నత పాఠశాల, భీమారం, ఫరూఖ్‌నగర్,
మహబూబ్‌నగర్.

చిత్రాలు : **ఉత్తమ్**
డి.టి.పి., లే ఔట్ & డిజైనింగ్ :
**స్టార్ మీడియా సర్వీసెస్, హైదరాబాద్**

SCERT TELANGANA

# విషయ సూచిక


| నెల | క్ర.సం. | పాఠం | నేర్చుకోవాల్సినవి | | పుట |
|---|---|---|---|---|---|
| జూన్ | ✦ | చిత్రకథలు, వర్ణమాల | సంసిద్ధత పాఠాలు | ... | 2-9 |
| | 1. | రంగు రంగుల పూలు | వర్ణమాల పునశ్చరణ | ... | 10 |
| జూలై | 2. | బతుకమ్మ పేరుద్దాం! | వర్ణమాల పునశ్చరణ | ... | 16 |
| | 3. | బతుకమ్మ ఆడుదాం! | గుణింతాల పునశ్చరణ ( ి, ా, ీ, ి ) | ... | 22 |
| | 4. | బతుకమ్మలెత్తుదాం! | గుణింతాల పునశ్చరణ ( ు, ూ, ృ, ె, ే, ై ) | ... | 28 |
| ఆగష్టు | 5. | పోయిరా గౌరమ్మ! | గుణింతాల పునశ్చరణ ( ొ, ో, ౌ, ం ) | ... | 34 |
| | 6. | అల్లో నేరెడల్లో | ఒత్తులు ్ట, ్ల | ... | 40 |
| సెప్టెంబర్ | 7. | పొట్టేలు కన్నతల్లి | ఒత్తులు ్య, ్ర | ... | 46 |
| | ★ | పిట్ట - పతంగి | చిత్రకథ చదువడం | ... | 51 |
| | 8. | తానె తందాన | ఒత్తులు ్ప, ్వ | ... | 52 |
| | ★ | సోపతి | చిత్రకథ చదువడం | ... | 57 |
| అక్టోబర్ | 9. | మా బుజ్జీ | ఒత్తులు ్చ, ్జ, ్న | ... | 58 |
| | 10. | బుక్కెడంత బువ్వ | ఒత్తులు ్క, ్డ | ... | 63 |
| నవంబర్ | 11. | ముత్యాల చెమ్మచెక్క | ఒత్తులు ్త, ్మ | ... | 68 |
| | ★ | ఆలోచన | చిత్రకథ చదువడం | ... | 73 |
| | 12. | ఎర్రా డబ్బుల బండి | ఒత్తులు ్బ, ్ళ | ... | 74 |
| | 13. | ఓ లచ్చా గుమ్మడి | ఒత్తులు ్గ, ్డ, ్మ | ... | 80 |
| డిసెంబర్ | 14. | కాళ్ళా గజ్జా | ఒత్తుల పునశ్చరణ | ... | 85 |
| | 15. | తెలంగాణ రాష్ట్రం | సంయుక్త, సంశ్లేష పదాలు | ... | 90 |
| | 16. | తెలివైన రాణి | కథ చెప్పడం, చదువడం, రాయడం | ... | 95 |
| జనవరి | 17. | కోడిపిల్ల | చిత్రకథ చెప్పడం, చదువడం, రాయడం | ... | 102 |
| | ★ | ఉపాయం | చిత్రకథ చదువడం | ... | 107 |
| | 18. | నాయనా... పులి | కథ చెప్పడం, చదువడం, రాయడం | ... | 108 |
| ఫిబ్రవరి | 19. | తెలుగు నెలలు | సంభాషణను చదువడం, రాయడం | ... | 114 |
| | ★ | పరమానందయ్య శిష్యులు | కథ చదువడం | ... | 121 |
| | 20. | శ్రీకృష్ణ శతకం | పద్యాలు చదువడం | ... | 122 |
| మార్చి | | పునర్విమర్శ | | | |
| | | పదాలు - అర్థాలు | | ... | 127 |


SCERT TELANGANA

చిత్రకథ - I

# దాటుదాం!

బొమ్మలు చూసి కథ చెప్పండి.

1



2



SCERT TELANGANA

3



4



SCERT TELANGANA

చిత్రకథ - II

# చిట్టి మొక్క

బొమ్మలు చూసి కథ చెప్పండి.

1



2





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA







SCERT TELANGANA

# కోతి చేష్టలు

## చిత్రకథ - III

బొమ్మలు చూసి కథ చెప్పండి.

1



2



3



4



బొమ్మల ఆధారంగా పదాలు రాయండి.

SCERT TELANGANA

చిత్రకథ - IV

# ఉపకారం

బొమ్మలు చూసి కథ చెప్పండి.

1


2


3


4


బొమ్మల ఆధారంగా పదాలు రాయండి.

SCERT TELANGANA

సంసిద్ధత పాఠం

# వర్ణమాల

**వర్ణమాలలోని అక్షరాలు చదువండి.**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | |
| య | ర | ల | వ | శ | | | | | |
| ష | స | హ | ళ | క్ష | ఱ | | | | |





**చదువండి**

(అ) పై పట్టికలోని .........

- నీలి రంగు అక్షరాలు పలుకండి.
- గులాబి రంగు అక్షరాలు పలుకండి.
- ఆకుపచ్చ రంగు అక్షరాలు పలుకండి.
- ఊదా రంగు అక్షరాలు పలుకండి.
- ఎరుపు రంగు అక్షరాలు పలుకండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

(ఆ) ఇంతకు ముందు పాఠాలలో పదాలు రాశారు కదా! వాటిలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించి వాటికి "◯" చుట్టండి.

ఉదా: ప ల క



## రాయండి

(అ) వర్ణమాలలోని అక్షరాల ఆధారంగా పదాలు కింది పట్టికలో రాయండి. చదువండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| ఈక | తబల | రమజడ |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

(ఆ) కింది పదం చదువండి. పదంలోని ప్రతి అక్షరంతో పదాలు రాయండి.

వనజపలక

వ న జ ప ల క

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20








# 1. రంగు రంగుల పూలు

సన్న సన్న జల్లుల్లా వలలో
వానజల్లు కురిసే వలలో
తోటలో పూలన్నీ వలలో
బతుకమ్మనే అడిగే వలలో
తంగేడు, గుమ్మడీ వలలో
బంతీ, చామంతులూ వలలో
కలువలు, పొగడాలూ వలలో
రుద్రాక్ష, వరహాలూ వలలో
ముత్యాలు, గునుగులూ వలలో
రంగురంగుల పూలూ వలలో
చక్కని పిలగాండ్లా వలలో
కొమ్మ కొమ్మా వంచీ వలలో
ఒడిసీ పట్టంగా వలలో
పూలసంచీ నిండే వలలో
పక పక నవ్వంగా వలలో
ఆనందముప్పొంగే వలలో

SCERT TELANGANA

## వినండి - మాట్లాడండి

(అ) గేయాన్ని లయబద్ధంగా పాడండి, అభినయించండి.

(ఆ) తోటలో ఏమేం ఉన్నాయి?

(ఇ) తోటలో ఉన్న వాళ్ళకు పేర్లు పెట్టండి? ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి?

(ఈ) పూలను ఎన్ని రకాలుగా ఉపయోగిస్తాం?

(ఉ) మీకు నచ్చిన పూలు ఏవి? ఎందుకు?



## చదువండి

(అ) కింది వాక్యాలను గేయంలో గుర్తించి గీత గీయండి.

సన్న సన్న జల్లుల్లా వలలో　　వానజల్లు కురిసే వలలో
పక పక నవ్వంగా వలలో　　పూల సంచీ నిండే వలలో

(ఆ) పాఠంలో కొన్ని పూల పేర్లు ఉన్నాయి. వాటి కింద గీత గీయండి. వాటిని రాయండి.

...................... ...................... ......................

...................... ...................... ......................

...................... ...................... ......................

(ఇ) పాఠం చదువండి. కింది పదాలలో అక్షరాలు సరిచేసి రాయండి.

1. లువలుక ......................　　2. హారవలూ ......................

3. డాగపొలు ......................　　4. చీలపూసం ......................

5. సీడిఒ ......................　　6. సేరికు ......................

SCERT TELANGANA

(ఈ) వర్ణమాల చదువండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | |
| | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | | |
| క | ఖ | గ | ఘ | ఙ | చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ |
| ట | ఠ | డ | ఢ | ణ | త | థ | ద | ధ | న | | |
| ప | ఫ | బ | భ | మ | య | ర | ల | వ | | | |
| | శ | ష | స | హ | ళ | క్ష | ఱ | | | | |

పాఠం చదువండి. పై వర్ణమాలలోని ఏ ఏ అక్షరాలు పాఠంలో ఉన్నవో గుర్తించి "◯" చుట్టండి. ఆ అక్షరాలు రాయండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| స | | | | | | | | | |
| | | | | | | | | | |

రాయండి

(అ) వర్ణమాలలో గుర్తించిన అక్షరాలతో పదాలు రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| | | |
| | | |

(ఆ) కింది అక్షరాలతో మొదలయ్యే పదాలు రాయండి.

| వ | ప | అ | త | మ | క |
|---|---|---|---|---|---|
| వల | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

(ఇ) **కింది వాక్యాలు చదువండి. బొమ్మలకు బదులు పేర్లు చేర్చి రాయండి.**

ఉదా:  చేతిలో జామపండు ఉంది.

ఉడుత చేతిలో జామపండు ఉంది.

1. సీత  లో చామంతి పూవు పెట్టింది.

______________________________

2. పలక పైన  ఉంది.

______________________________

3. రజిత  మీద కుండ ఉంది

______________________________

4. రాముని మెడలో  ఉంది.

______________________________

(ఈ) **"మనం చదువగలం" వాక్యంలోని అక్షరాలతో కొత్త పదాలు రాయండి.**

ఉదా: మంచం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## సృజనాత్మకత

మీకు ఇష్టమైన ఏదైనా ఒక పువ్వు బొమ్మ గీయండి. రంగులు వేయండి.

ఆ పువ్వు గురించి రాయండి.

SCERT TELANGANA



SCERT TELANGANA

పాఠం

# 2. బతుకమ్మ పేరుద్దాం!

తీరైన పువ్వులనూ కోల్ - ఏరీ తెచ్చామూ కోల్
రంగుల పూలన్నీ కోల్ - రాసులుగా పోసీ కోల్
సిబ్బిల ఆకులూ కోల్ - సిత్రంగా పరిచీ కోల్
దోసిట్ల పూలన్నీ కోల్ - దొంతులుగా పేర్చీ కోల్
అమ్మమ్మ చెప్పంగా కోల్ - అందంగా తీర్చీ కోల్
ఇంట్లోని వారంతా కోల్ - పూజలె చేయంగా కోల్
గౌరీశంకరున్నీ కోల్ - భక్తితో కొలువంగా కోల్
ఘనమైన బతుకమ్మా కోల్ - ఫలములనివ్వమ్మా కోల్
ఊరూ ఊరంతా కోల్ - ఉత్సవమే నిండా కోల్
ఓయమ్మలక్కలూ కోల్ - రండీ పోదామూ కోల్



SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వినండి - మాట్లాడండి

(అ) గేయాన్ని పాడండి, అభినయం చేయండి.

(ఆ) చిత్రంలో పిల్లలు ఎందుకట్లా పేరుస్తున్నారు?

(ఇ) పిల్లలు ఏయే పువ్వులను పేరుస్తున్నారు? నువ్వైతే ఇంకా ఏ పూలతో పేరుస్తావు?

(ఈ) ముసలమ్మ వారికి ఏం చెప్తుండవచ్చు?

(ఉ) పేర్చిన బతుకమ్మను ఎక్కడికి తీసుకపోతారు? ఏంచేస్తారు?



## చదువండి

(అ) కింది వాక్యాలు గేయంలో ఎక్కడున్నవో గుర్తించి పెన్సిల్‌తో గీత గీయండి.

1. రంగుల పూలన్నీ, రాసులుగా పోసీ
2. ఇంట్లోని వారంతా, పూజలె చేయంగా
3. ఊరూ ఊరంతా, ఉత్సవమే నిండా



(ఆ) కింది పదాలు చదువండి. గేయంలో ఎక్కడున్నవో గుర్తించండి. ఆ పదాలకు '◯' చుట్టండి.

| | |
|---|---|
| 1. ఏరీ | 2. అందంగా |
| 3. ఘనమైన | 4. కొలువంగా |
| 5. వారంతా | 6. పోదాము |
| 7. ఆకులూ | 8. పరిచీ |
| 9. రాసులుగా | 10. ఊరూ |



(ఇ) పై పదాలలోని ఏ ఏ అక్షరాలు వర్ణమాలలో ఉన్నవో వాటికి వర్ణమాలలో '◯' చుట్టండి.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఈ) పట్టికలోని అక్షరాలు చదువండి.

| | | |
|---|---|---|
| వ | న | గ |
| క | మ | అ |
| ప | ఊ | స |
| డ | త | య |
| ర | చ | ద |
| ల | ట | బ |

కింది పదాలలో ఒక అక్షరం లేదు. పై పట్టికలో చూసి సరైన అక్షరాన్ని రాయండి.

1. కడ.........
2. చవ.........
3. ఉడు.........
4. ఎచ.........
5. కల.........
6. దవ.........
7. .........లక
8. .........రద
9. .........నస
10. .........యల
11. .........డప
12. .........డవ
13. న.........క
14. ఆ.........వ
15. ఈ.........న
16. క.........ల
17. మ.........త
18. ఉ.........వ



## రాయండి

(అ) కింది పట్టికలో సూచించిన అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి.


| జ | గ | చ | ద | న | ల |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

SCERT TELANGANA

(అ) వాక్యంలో ఉన్న బొమ్మను చూడండి. బొమ్మకు సరైన పదంతో వాక్యాన్ని తిరిగి రాయండి.

1. భీముని చేతిలో  ఉంది.

______________________________

2.  లో చిక్కిన చేపలు.

______________________________

3. ఉమ చేతిలో  ఉంది.

______________________________

4. ఆవు మెడలో  ఉంది.

______________________________

(ఇ) వర్ణమాల ఆధారంగా ఇట్లాంటి మరి కొన్ని పదాలు మీరు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కల | మంట | అటక | మంచం | జలజ |
| గడంచ | అమల | చకచక | పడగ | తలగడ |
| | | | | |
| | | | | |
| | | | | |

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఈ) ఈ పట్టికలోని పదాలతో వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఈ | పలక | అమల | పంట |
| | దండ | | ఆనందం |
| | ఆట | ఆడటం | కలం |
| | పంట | | దండ |
| | కలం | శనగ | పలక |







ఉదా: ఈ కలం అమల కలం



**సృజనాత్మకత** కింది బొమ్మ గీసి రంగులు వేయండి.




SCERT TELANGANA

పాఠం

# 3. బతుకమ్మ ఆడుదాం!

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో -బంగారు బతుకమ్మ ఉయ్యాలో
కరుణించ రావమ్మ ఉయ్యాలో -కాపాడి మమ్మేలు ఉయ్యాలో
శాంకరీ పార్వతీ ఉయ్యాలో -శాంభవీ నీవమ్మ ఉయ్యాలో
కాశిమల్లె పూలు ఉయ్యాలో -కనకాంబరాలతో ఉయ్యాలో
మందారపూవుల ఉయ్యాలో -మాత నిను పూజింతు ఉయ్యాలో
పారిజాతం బంతి ఉయ్యాలో -బీరపూవుల తోడ ఉయ్యాలో
సీతజడ పూలతో ఉయ్యాలో -శ్రీలక్ష్మి పూజింతు ఉయ్యాలో
మా ఊరి గౌరమ్మ ఉయ్యాలో -మా తల్లి నీవమ్మ ఉయ్యాలో





SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వినండి - మాట్లాడండి

(అ) బొమ్మలోని వాళ్ళు ఏం చేస్తున్నారు?

(ఆ) ఇట్లా మీరు ఎప్పుడైనా ఆడారా? ఈ ఆటను ఎట్లా ఆడుతారు?

(ఇ) మీ ఊళ్ళో పాడే బతుకమ్మ పాట లేదా ఏదైన పాట పాడండి.

(ఈ) బతుకమ్మ ఆడిన తర్వాత ఏం చేస్తారు?

## చదువండి

(అ) గేయంలో ఉన్న ా ా ి ీ గల పదాలు గుర్తించి వాటి కింద గీత గీయండి. చదువండి.

(ఆ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదువండి.

1. కయ - కాయ
2. పట - పాట
3. మమ - మామ
4. జమ - జామ
5. తత - తాత
6. చిమ - చీమ
7. తిగ - తీగ
8. పిట - పీట
9. సిత - సీత
10. కిస - కీస



(ఇ) కింది వాక్యాలు చదువండి ా ా ి ీ ఉన్న అక్షరాలు రాయండి.

1. బీరతీగ పాకింది.
2. లలిత గీత గీసింది.
3. గీతకు టీకా వేసింది.
4. తాత మీసం బాగుంది.
5. రహీం పీక ఊదాడు.
6. కాకి ఈక రాలింది.

| ా | ా | ి | ీ |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

**(ఈ) కింది పదాలు చదువండి. సరియైన పదంతో జతపరుచండి.**

| | |
|---|---|
| 1. కాయ | అరిచింది |
| 2. కాకి | కాసింది |
| 3. తీగ | ఊగింది |
| 4. ఊయల | పాకింది |
| 5. పతంగి | వాలింది |
| 6. ఈగ | ఎగిరింది |
| 7. పాప | వీచింది |
| 8. గాలి | అంబాడింది. |



## రాయడం

**(అ) గళ్ళలో ఇచ్చిన అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి, చదువండి.**

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | కా | | | | | | | | | | | | | | |
| ి | కి | | | | | | | | | | | | | | |
| ీ | కీ | | | | | | | | | | | | | | |

**పై గుణింత అక్షరాలు ఉన్న పదాలు రాయండి.**

ఉదా : కాకి ______ చీమ ______ పిలక ______ కాకరకాయ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______

SCERT TELANGANA

(ఆ) కింది గళ్ళలో దాగి వున్న ✓ ా ి ీ పదాలు వెతికి, వేరు చేసి పట్టికలో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| సిం | హం | స | లి | జం |
| కి | టి | కి | బి | చీ |
| ఆ | ది | వ | జా | మ |
| ట | పీ | ల | కా | డ |
| మీ | క | వి | గీ | త |

| ✓ పదాలు | ా పదాలు | ి పదాలు | ీ పదాలు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

(ఇ) బొమ్మలు చూసి వాక్యాలు రాయండి.







SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## సృజనాత్మకత

ఈ బొమ్మకు రంగులు వేయండి!



SCERT TELANGANA

పాఠం

# 4. బతుకమ్మలెత్తుదాం !




తీరొక్క రంగూల ఉయ్యాలో
    రామచిలుకలోలె ఉయ్యాలో
ఓణీలు జడకుచ్చులు ఉయ్యాలో
    ఒయ్యార మొలకంగ ఉయ్యాలో
బుట్టబొమ్మలోలె ఉయ్యాలో
    బుజ్జిపాపలు కదిలె ఉయ్యాలో
అద్దాల రవికెలు ఉయ్యాలో
    ముత్యాల చీరెలు ఉయ్యాలో
నడుముకూ వడ్డాణం ఉయ్యాలో
    నాణ్యమైన నగలు ఉయ్యాలో
నిండైన గాజుల్ల ఉయ్యాలో
    బతుకమ్మలెత్తిరి ఉయ్యాలో
బాజ భజంత్రీలు ఉయ్యాలో
    సన్నాయి డప్పుల్ల ఉయ్యాలో
నడిచేటి పాదాలు ఉయ్యాలో
    నదులనూ బోలు ఉయ్యాలో
వాడవాడేకమై ఉయ్యాలో
    ఊరి మధ్యన చేరి ఉయ్యాలో
సొంపైన పాటల్ల ఉయ్యాలో
    బతుకమ్మలాడిరి ఉయ్యాలో



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని బొమ్మను చూడండి. ఎవరెవరు ఎట్లా తయారైనారో చెప్పండి?

(ఆ) వాళ్ళంతా ఏం చేస్తున్నారు? ఎక్కడికి పోతున్నారు?

(ఇ) బతుకమ్మ పండుగకు మీరెట్లా తయారైతారో చెప్పండి.

(ఈ) బతుకమ్మ పండుగకే గాక ఇంకా ఎప్పుడెప్పుడు పూలను ఉపయోగిస్తారో చెప్పండి.

(ఉ) ఊరేగింపుగా పోయే పండుగలు ఇంకా ఏమేం ఉంటాయి?

## చదువండి

(అ) ఇచ్చిన వాక్యాలు గేయంలో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.


1. ఓణీలు జడకుచ్చులు ఉయ్యాలో
2. నిండైన గాజుల్ల ఉయ్యాలో
3. వాడవాడేకమై ఉయ్యాలో
4. నాణ్యమైన నగలు ఉయ్యాలో



(ఆ) కింది పదాలు గేయంలో ఎక్కడున్నవో గుర్తించండి. ఆ పదాలకు ‘ ◯ ’ చుట్టండి.

1. రామచిలుక
2. బాజ భజంత్రీలు
3. నడుముకూ
4. బుట్టబొమ్మాలోలె
5. నాణ్యమైన
6. నడిచేటి
7. కదిలె
8. నదులనూ





SCERT TELANGANA

(ఇ) పాఠం చదువండి. పాఠంలోని గుణింతాక్షరాలను కింది పట్టికలో రాయండి.

| ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |



(ఈ) కింది గుణింతాక్షరాలు కలుపుతూ చదువండి. పదాలు రాయండి.

కుం, పం, మం → చె ______ ______ ______

పై → న, రు, స ______ ______ ______

పూ → త, జ, లు ______ ______ ______

నే, చే, మే → సె ______ ______ ______



**రాయండి**

(అ) కింది అక్షరాలకు గుణింతాలు రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ె | | | | | | | | | | | | | | | | | | | | | |
| ే | | | | | | | | | | | | | | | | | | | | | |
| ై | | | | | | | | | | | | | | | | | | | | | |
| ొ | | | | | | | | | | | | | | | | | | | | | |
| ో | | | | | | | | | | | | | | | | | | | | | |
| ౌ | | | | | | | | | | | | | | | | | | | | | |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఆ) ముందు గళ్లలోని మీరు రాసిన గుణింత అక్షరాలు ఉపయోగించి పదాలు రాయండి.

ఉదా: మునగ కూతురు గెలుపు కేక జైలు

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి. వాటితో ఏర్పడే పదాలు రాయండి.


| | | | | |
|---|---|---|---|---|
| తే | రై | జే | గే | ల |
| తు | కే | నే | రు | ద |
| కా | పా | కు | లు | బు |
| పూ | టు | కి | క | డు |
| పై | మె | త | మై | డ |

ఉదా: రైతు మెద

(ఈ) కింది బొమ్మల పేర్లు చెప్పండి. వాటితో వాక్యాలు రాయండి.

1) 

2) 

3) 

4) 

5) 

ఉదా: ఇది ఒక రూపాయి.

1. ..............................

..............................

2. ..............................

..............................

3. ..............................

..............................

4. ..............................

..............................

5. ..............................

..............................


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## సృజనాత్మకత

'సీతాకోకచిలుక' బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాని గురించి రాయండి.




SCERT TELANGANA


# 5. పోయిరా గౌరమ్మ !

పాఠం

ఆటల్లో పాటల్లో చందమామ - ఆడబిడ్డాలంత చందమామ
ఉయ్యాల పాటలు చందమామ - కోలాటమాటలు చందమామ
చెలకల్లో పండిన చందమామ - జొన్నలు సజ్జలు చందమామ
సన్నని బియ్యము చందమామ - మొక్కజొన్నలను చందమామ
పొడులుగా దంచేసి చందమామ - గొప్పగా అర్పించి చందమామ
పసుపుకుంకుమలిచ్చి చందమామ - వాయినాలు పంచి చందమామ
మోటబాయి కాడ చందమామ - పారే వాగు కాడ చందమామ
కాలువా ఒడ్డున చందమామ - చెరువు గట్లలోన చందమామ
నిద్దుర పొమ్మంటు చందమామ - జోలపాటలు పాడి చందమామ
సల్లంగ నువ్వుండ చందమామ - సొమ్ములే ఇవ్వంగ చందమామ
పోయిరా గౌరమ్మ చందమామ - పోయిరావే గౌరి చందమామ
మల్లొచ్చె ఏడాది చందమామ - మరలిరావే తల్లి చందమామ.



SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వినండి - మాట్లాడండి



(అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయించండి.

(ఆ) చెరువు గట్టు మీద ఏం జరుగుతున్నదో చెప్పండి.

(ఇ) చెరువు నీళ్ళలో బతుకమ్మలను వేస్తున్నారు కదా! ఇట్లా చెరువు దగ్గర జరుపుకునే పండుగలు ఏవి?

(ఈ) చెరువు దగ్గర ఇంకా ఏమేం చేస్తారు?

(ఉ) మీరు చూసిన చెరువు గురించి చెప్పండి.

## చదువండి

(అ) కింది వాక్యాలను గేయంలో గుర్తించి, గీత గీయండి.



1. పొడులుగా దంచేసి చందమామ
2. జొన్నలు సజ్జలు చందమామ
3. జోలపాటలు పాడి చందమామ
4. మోటబాయి కాడ చందమామ
5. పోయిరా గౌరమ్మ చందమామ

(ఆ) 1. గేయంలో నీళ్ళుండే ప్రాంతాలు, ధాన్యాలు ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.

ఉదా: మోటబాయి 1............. 2............. 3...............

ఉదా: జొన్నలు 1............. 2............. 3...............

2. పాఠంలో 'యి' అక్షరం గల పదాలు గుర్తించి గీత గీయండి, రాయండి.

ఉదా: పోయిరా 1............. 2............. 3...............

(ఇ) కింది పేరా చదువండి. ా ో ౌ గుణింతాలున్న అక్షరాలకు '◯' చుట్టండి.

గోవిందు, తన కొడుకు చంద్రమౌళి, కోడలు సౌదామిని మరియు మనుమరాలు గౌరితో కలిసి కొండగట్టు జాతరకు పోయిండు. అక్కడ గోడపై నున్న కోతి పోస్టర్‌ను చూసి, గౌరి తనకు కోతి కావాలని లొల్లి చేసింది. గోవిందు కోతి బొమ్మను కొనిచ్చిండు. గౌరి ఏడుపు ఆపింది.

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఈ) పాఠంలోని గుణింతాక్షరాలు ఈ గుణింతాల చార్టులో గుర్తించి '◯' చుట్టండి. కింది గుణింతాలతో వీలైనన్ని పదాలు తయారు చేయండి. చెప్పండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ౄ | ె | ే | ై | ొ | ో | ౌ | ం | ః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | కా | కి | కీ | కు | కూ | కృ | కౄ | కె | కే | కై | కొ | కో | కౌ | కం | కః |
| గ | గా | గి | గీ | గు | గూ | గృ | గౄ | గె | గే | గై | గొ | గో | గౌ | గం | గః |
| చ | చా | చి | చీ | చు | చూ | చృ | చౄ | చె | చే | చై | చొ | చో | చౌ | చం | చః |
| జ | జా | జి | జీ | జు | జూ | జృ | జౄ | జె | జే | జై | జొ | జో | జౌ | జం | జః |
| ట | టా | టి | టీ | టు | టూ | టృ | టౄ | టె | టే | టై | టొ | టో | టౌ | టం | టః |
| డ | డా | డి | డీ | డు | డూ | డృ | డౄ | డె | డే | డై | డొ | డో | డౌ | డం | డః |
| త | తా | తి | తీ | తు | తూ | తృ | తౄ | తె | తే | తై | తొ | తో | తౌ | తం | తః |
| ద | దా | ది | దీ | దు | దూ | దృ | దౄ | దె | దే | దై | దొ | దో | దౌ | దం | దః |
| న | నా | ని | నీ | ను | నూ | నృ | నౄ | నె | నే | నై | నొ | నో | నౌ | నం | నః |
| ప | పా | పి | పీ | పు | పూ | పృ | పౄ | పె | పే | పై | పొ | పో | పౌ | పం | పః |
| బ | బా | బి | బీ | బు | బూ | బృ | బౄ | బె | బే | బై | బొ | బో | బౌ | బం | బః |
| మ | మా | మి | మీ | ము | మూ | మృ | మౄ | మె | మే | మై | మొ | మో | మౌ | మం | మః |
| య | యా | యి | యీ | యు | యూ | యృ | యౄ | యె | యే | యై | యొ | యో | యౌ | యం | యః |
| ర | రా | రి | రీ | రు | రూ | రృ | రౄ | రె | రే | రై | రొ | రో | రౌ | రం | రః |
| ల | లా | లి | లీ | లు | లూ | లృ | లౄ | లె | లే | లై | లొ | లో | లౌ | లం | లః |
| వ | వా | వి | వీ | వు | వూ | వృ | వౄ | వె | వే | వై | వొ | వో | వౌ | వం | వః |
| శ | శా | శి | శీ | శు | శూ | శృ | శౄ | శె | శే | శై | శొ | శో | శౌ | శం | శః |
| ష | షా | షి | షీ | షు | షూ | షృ | షౄ | షె | షే | షై | షొ | షో | షౌ | షం | షః |
| స | సా | సి | సీ | సు | సూ | సృ | సౄ | సె | సే | సై | సొ | సో | సౌ | సం | సః |
| హ | హా | హి | హీ | హు | హూ | హృ | హౄ | హె | హే | హై | హొ | హో | హౌ | హం | హః |
| ళ | ళా | ళి | ళీ | ళు | ళూ | ళృ | ళౄ | ళె | ళే | ళై | ళొ | ళో | ళౌ | ళం | ళః |

SCERT TELANGANA





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## రాయడం

(అ) కింది వాటిని చదువండి. వాక్యంలోని బొమ్మలకు బదులు వాటి పేర్లు చేర్చి వాక్యాలు రాయండి.

ఉదా:  లో  ఉన్నది.

.................... పొలంలో కొడవలి ఉన్నది. ....................

1.  మీద  ఉన్నది.


..........................................................................

..........................................................................

2.   వేసుకొన్నది.

..........................................................................

..........................................................................

3.  పక్కన  ఉన్నది.

..........................................................................

..........................................................................

4.   మీద వాలింది.

..........................................................................

..........................................................................

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఆ) గళ్ళలో ఉన్న పదాలు గుర్తించండి. రాయండి.

| | | | |
|---|---|---|---|
| కొ | డు | కు | పొ |
| పో | క | డ | డి |
| టౌ | ను | తౌ | డు |
| కో | పం | కౌ | లు |

(ఇ) బొమ్మ చూసి వాక్యం రాయండి.

1. 

2. 

3. 




## సృజనాత్మకత

ఒక పూల తోటలో చిలుక, కోకిల, నెమలి కలుసుకున్నాయి. అవి వాటికి ఏ పూలు కావాలో చెప్పాయి. ఏమని చెప్పినవో ఊహించి రాయండి.

**చిలుక: నాకు తంగేడు పూలు కావాలి.**





కోకిల : ______

నెమలి : ______

చిలుక : ______

SCERT TELANGANA

పాఠం

# 6. అల్లో నేరెడల్లో (ట , ల)



అల్లో నేరెడల్లో అల్లో నేరెడల్లో
అల్లల్ల నేరాడి అల్ల నేరాడి అల్లో నేరెడల్లో
పుట్టెడు ఉస్కెల పుట్టెనొక చెట్టు అల్లో నేరెడల్లో
అల్లనేరెడి కింద సల్లాని చెలిమె అల్లో నేరెడల్లో
సల్లాని చెలిమెల్ల సద్దారగించి అల్లో నేరెడల్లో
చెంబుతో నీళ్ళుబోస్తే పచ్చాని చెట్టాయె అల్లో నేరెడల్లో
అండతో నీళ్ళు బోస్తే ఆకాశమంతాయె అల్లో నేరెడల్లో
మీ ఇంట్ల రాజవ్వ పెండ్లిల్లనాడు అల్లో నేరెడల్లో
ఆ చెట్టు కట్టెలు పెండ్లిపీటాలు అల్లో నేరెడల్లో
ఆ చెట్టు ఆకులు పచ్చ తోరణాలు అల్లో నేరెడల్లో

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి?

(ఆ) పాఠంలోని బొమ్మను చూసి ఏమేం కనిపిస్తున్నవో చెప్పండి?

(ఇ) పాఠంలోని బొమ్మను చూడండి. పెండ్లిలో చెట్ల నుండి లభించేవి ఏవి వాడుతారో చెప్పండి?

(ఈ) చెట్లు పెంచడం వల్ల లాభాలేమిటో చెప్పండి.



## చదువండి

(అ) కింది పదాలు చదువండి. పాఠంలో ఉన్నవాటిని గుర్తించి వాటిచుట్టూ '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| 1. పుట్టెనొక | 2. చెట్టాయె | 3. పుట్టెడు | 4. కట్టెలు |
| 5. చెలిమెల్ల | 6. సల్లాని | 7. పెండ్లిల్ల | 8. అల్లల్ల |

(ఆ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి అదే అక్షరం ఒత్తు చేర్చి చదువండి. రాయండి.

1. చెటు .....................  4. పుట .........................

2. పిలి .....................  5. బలి .........................

3. పొటేలు .....................





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

(ఇ) కింది అక్షరాలు కలుపుతూ పదాలు చదువండి. రాయండి.


పి, పు, అ, గి → ట్ట
__________
__________
__________
__________

రొ, పె, క, ము → ట్టె
__________
__________
__________
__________

బ, చ, పి, పు → ల్ల
__________
__________
__________
__________

చె, త, బ, న → ల్లి
__________
__________
__________
__________


(ఈ) కింది వాక్యాలు గబగబ చదువండి.



చెట్టుమీద పాలపిట్ట – చెట్టుకింద పాముపుట్ట



గట్టుమీద రావిచెట్టు – గట్టుకింద రేగుచెట్టు



గోడమీద బల్లిపిల్ల – బల్లకింద పిల్లిపిల్ల

(ఉ) కింది పదాలు వాక్యాలలో ఎక్కడ ఉండాలో చూసి రాయండి.

| పెట్టింది, పట్టింది, చల్లింది, అల్లింది. |
|---|

ఉదా: అనిత గింజలు చల్లింది.



1. గిరిజ పూలదండ __________

2. మంగ రేణుకకు బొట్టు __________



3. పాము ఎలుకను __________


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

(ఊ) కింది పదాలు చదువండి. వాటి వరుసను సరిచేసి వాక్యాలు రాయండి.



1. కట్టింది పట్టుచీర పల్లవి.

.....................................................................................


.....................................................................................



2. ఉంటాయి తెల్లగా మల్లెపూలు

.....................................................................................

.....................................................................................



3. చింతకాయ ఉంటది పుల్లగా

.....................................................................................

.....................................................................................



4. కోడిపిల్ల ఎగరలేదు పైకి

.....................................................................................

.....................................................................................



## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ట్ట | ట్టా | | | | | | | | | | | | |
| ల్ల | ల్లా | | | | | | | | | | | | |

| ట్ట | ల్లి | ట్టు | ల్లె |
|---|---|---|---|
| ఉదా: కట్ట | పిల్లి | అట్టు | పల్లె |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


SCERT TELANGANA

(ఆ) కింది బొమ్మలకు పేర్లు రాయండి. వాటితో వాక్యాలు చెప్పండి, రాయండి.














1. ______________________

2. ______________________

3. ______________________


4. ______________________

5. ______________________

6. ______________________

(ఇ) చెట్టుకు సంబంధించిన పదాలు రాయండి.






SCERT TELANGANA

## సృజనాత్మకత

కింది బొమ్మను చూడండి. దాని గురించి రాయండి.






SCERT TELANGANA

పాఠం

# 7. పొట్టేలు కన్నతల్లి (్ర, ్ర)



పొట్టేలు కన్నతల్లి గొర్రే గొర్రే

దున్నపోతు కన్నతల్లి బర్రే బర్రే

ఉమ్మెత్తకాయ తింటె వెర్రే వెర్రే


చిన్న చెల్లెకు చీమకుడితె ఒర్రే ఒర్రే

మిరపకాయ కొరికితె చుర్రే చుర్రే

బురదలోన కాలు వేస్తె పుర్రే పుర్రే

ముందుపళ్ళు ఊడిపోతె తొర్రే తొర్రే

తొర్రి నోట్లొ అంబలిపోస్తె జుర్రే జుర్రే



## వినండి - మాట్లాడండి


(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) జుర్రుడంటే ఏమిటి? మీరు వేటిని జుర్రుతారు?

(ఇ) ఒర్రుడంటే ఏమిటి? మీరు ఎప్పుడెప్పుడు ఒర్రుతారు?

(ఈ) మిరపకాయతో ఏమేం చేస్తారు?

(ఉ) తింటే కారంగా ఉండేవి ఏవి?



## చదువండి

(అ) గొర్రె గొర్రె, బర్రె బర్రె లాంటి ప్రాసపదాలు గేయంలో ఏమేం ఉన్నవో వాటి కింద గీత గీయండి.

(ఆ) కింది పదాలు తప్పులు లేకుండా చదువండి. '్న' ఒత్తు, '్ర' ఒత్తు ఉన్న అక్షరాలు చివరకు ఉన్న పదాలకు '◯' చుట్టండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | కర్ర | - తొర్ర | | 7. | అన్న | - వెన్న |
| 2. | కర్రావు | - ఎర్రావు | | 8. | చిన్ని | - కొన్ని |
| 3. | మర్రి | - జెర్రి | | 9. | కన్ను | - జున్ను |
| 4. | బర్రె | - గొర్రె | | 10. | వెన్నెల | - చిన్నెలు |
| 5. | గుర్రం | - మొహర్రం | | 11. | చిన్నారి | - పొన్నారి |
| 6. | చిర్రగోనె | - బుర్రకథ | | 12. | అన్నెం | - పున్నెం |

SCERT TELANGANA

(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడాలు గుర్తిస్తూ చదవండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | కనతల్లి | - | కన్నతల్లి | 4. | మరి | - | మర్రి |
| 2. | జురె | - | జుర్రె | 5. | గనేరు | - | గన్నేరు |
| 3. | అనం | - | అన్నం | 6. | విసురాయి | - | విసుర్రాయి |

(ఈ) కింది వాక్యాలు ధారాళంగా చదవండి.

1. వెంకన్న వెన్న తిన్నాడు.
2. మర్రితొర్రలో పావురం ఉన్నది.
3. కర్రె ఆవుకు చిన్న దూడ పుట్టింది.
4. గిన్నెలో బర్రెపాలు ఉన్నాయి.
5. నిన్న లింగన్న ఊరికి పోయాడు.

| వాక్యాలలోని పదాలు పట్టికలో రాయండి. | |
|---|---|
| '్ర' ఒత్తు పదాలు | '్న' ఒత్తు పదాలు |
| ________ | ________ |
| ________ | ________ |

(ఉ) కింది వాక్యాలు చదవండి - ఇట్లాంటివి మరికొన్ని అడగండి. వాటిని రాయండి.

బల్లి, పిల్లి ఒకటేనా?
పుట్ట, తట్ట ఒకటేనా?
మర్రి, జెర్రి ఒకటేనా?
వెన్న, జున్ను ఒకటేనా?

చల్ల ............ ఒకటేనా?
................ తట్టు ఒకటేనా?
తొర్ర ............ ఒకటేనా?
.................కన్ను ఒకటేనా?

## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ˊ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ్ర | ్రా | | | | | | | | | | | | |
| న్న | న్నా | | | | | | | | | | | | |

ఉదా : కర్ర

________ ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

________ ________ ________ ________ ________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఆ) కింది పదాలకు సరైన చోట ఒత్తులు చేర్చి రాయండి.



1. మటితట ............  2. నలకాకి .............  3. జునుపాలు ...........



4. గొరెల మంద ............  5. ములుగర .............  6. పినీసు ...........

(ఇ) 'ట్ట', 'ద్రి', 'న్న', 'ల్లి' చివరగా వచ్చే పదాలు రాయండి.

| అట్ట | మద్రి | అన్న | బల్లి |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

(ఈ) బొమ్మకు తగిన పదాలతో వాక్యాలు రాయండి.



1.  లో  ఉన్నవి.

..........................................................................................

..........................................................................................

2. గాంధీ తాత చేతిలో  ఉన్నది.

..........................................................................................

..........................................................................................

3.  లో  ఉన్నది.

..........................................................................................

..........................................................................................


SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## సృజనాత్మకత

**బొమ్మల ఆధారంగా వాక్యాలు రాయండి.**





అనగా అనగా అడవిలో ఒక ................ ఉన్నది. దాని మీద ......... ......, ................. ఉన్నాయి. కాకి ..............తో గూడు ........................ పిచ్చుక పీచుతో .......................... కట్టింది. ఒకరోజు వాన పడ్డది. కాకి గూడు ........................ కాకి ................ ఇంటికి పోయింది. పిచ్చుకను ................ అని అడిగింది.

కాకి ............................................................................

...................................................................................

...................................................................................


...................................................................................

...................................................................................




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# పిట్ట - పతంగి




SCERT TELANGANA




# 8. తానె తందాన (్ప, ్ద)

తాన తందన తానె తానే తందానా – రాజనందాన
లంబాడి తండల్ల ఎరుక జెప్పుత – సోది జెప్పుత
పోయిరా కోడాల పోయిరావమ్మా – చెప్పిరావమ్మ
అన్ని సొమ్ములు బెట్టి అద్దంల జూసే – ముద్దులా కోడలు
అద్దంల తన నీడ దిద్దినట్టుండే – అద్దినట్టుండే
తాన తందన తానె తానే తందానా – రాజనందాన


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

(ఆ) పాఠంలోని బొమ్మలు చూసి ఏం జరుగుతున్నదో చెప్పండి.

(ఇ) మనం ఏదైన పండుగ రోజున గాని లేదా చుట్టాల ఇంటికి గాని పోయే ముందు ఎట్లా తయారైతామో చెప్పండి.

(ఈ) సోది చెబుతున్నట్లు అభినయించండి.




## చదువండి

(అ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి గీత గీయండి.

1. పోయిరా కోడాల
2. సోది జెప్పుత
3. అద్దంల తన నీడ

(ఆ) కింది పదాలు చదువండి. ద, ్ప ఒత్తులున్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ముద్ద | - | గద్ద | వద్దు | - | హద్దు |
| చద్ది | - | మద్ది | ఉప్పు | - | పప్పు |
| గద్దె | - | మిద్దె | కన్ను | - | మన్ను |
| దొప్ప | - | కొరిప్ప | కప్ప | - | గొప్ప |
| దుప్పి | - | చప్పిడి | తప్పు | - | ఒప్పు |
| కొప్పెర | - | కుప్పెలు | అప్పు | - | ముప్పు |



(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడా ఏమున్నది?

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ముద | - | ముద్ద | 4. | కప | - | కప్ప |
| 2. | గుదులు | - | గుద్దులు | 5. | పుపొడి | - | పుప్పొడి |
| 3. | ఉదెర | - | ఉద్దెర | 6. | కపు | - | కప్పు |




SCERT TELANGANA

(ఈ) కింది పదాలు జతపరిచి రాయండి.

| | | |
|---|---|---|
| 1. ఎద్దుల | గుంపు | 1...................... |
| 2. గద్దల | బండి | 2. ...................... |
| 3. పప్పు | జోడు | 3...................... |
| 4. చెప్పుల | చారు | 4...................... |





(ఉ) కింది అక్షరాలు కలుపుకుంటూ పదాలు రాయండి.

అ, పో, చె, జు → ట్టు

ఎ, ము, గు, వ → ద్దు

మొ, కు, చి, తె → ప్ప

మి, గ, అ, వి → ద్దె

(ఊ) కింది వాక్యాలలో కొన్ని అక్షరాలకు ఒత్తులు లేవు. సరైన ఒత్తులు చేర్చి చదువండి.

1. చెటు తొరలో పాలపిట
2. ఎదుల బండి పోతుంది.
3. పెదలమాట చదిమూట
4. ఉపులేని పపు చపగా ఉంటుంది.



SCERT TELANGANA



## రాయండి

**(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.**

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ద్ద | ద్దా | | | | | | | | | | | | |
| ప్ప | ప్పా | | | | | | | | | | | | |

| ద్ద | ద్ది | ప్ప | ప్పు | ద్దు |
|---|---|---|---|---|
| ఉదా: గద్ద | చద్ది | మొప్ప | ఉప్పు | ఎద్దు |

**(ఆ) బొమ్మలకు బదులుగా పదాలతో వాక్యాలు చదవండి. రాయండి.**

1. పాప  లో చూసి బొట్టు పెట్టుకున్నది. ........................................

   ........................................................................

2. తాత  కొన్నాడు. ........................................................

3.  బెకబెక అంటుంది ..............................................

4.  బండిని గుంజుతున్నాయి. ........................................

**(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.**



| | | | |
|---|---|---|---|
| అ | క | ము | వె |
| గ | న్న | ఉ | ప్పు |
| సు | ప్ప | ల్లె | ద్ద |
| ద్ర | ప | ట్ట | ం |

ఉదా: అల్లం

SCERT TELANGANA

**(ఈ) కింది వాక్యాలలోని పదాల వరుసను సరిచేసి అందంగా గీతలలో రాయండి.**

1. పెట్టింది సీత కొప్పున పూలు

2. చెద్దరు తమ్ముడికి కప్పాడు మహేష్

3. భవాని కుట్టింది అద్దాలు గౌనుకు

4. చెప్పకూడదు ఎప్పుడూ అబద్ధాలు ఎవరూ

## సృజనాత్మకత

**కింది పదాల ఆధారంగా వాక్యాలు రాయండి.**



ఉదా: గట్టు - చెట్టు

గట్టు మీద చెట్టు ఉన్నది.

1. చెట్టు - పిట్ట

2. పిట్ట - పుల్లలు

3. పుల్లలు - గూడు

4. గూడు - పిల్లలు

SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


# సోపతి




## చదువు - ఆనందించు




ఒక కుందేలు, కోతి సోపతి ఉండేవి.



ఒక రోజు కుందేలు బావిలో పడింది.



అది కోతి చూసింది.



కోతి ఊడను పట్టుకొని ఊగులాడింది.




కుందేలు కోతి తోకను పట్టుకున్నది.



కోతి తోకను పట్టుకొని
కుందేలు పైకి ఎక్కింది.

SCERT TELANGANA




పాఠం

# 9. మా బుజ్జీ (్చ, ్జ, ్న)

బుజ బుజ రేకుల మా బుజ్జీ
బుజ్జారేకుల మా బుజ్జీ
పచ్చని పోగుల మా బుజ్జీ
పసిడి రంగుల మా బుజ్జీ
బస్సుల పోతే మా బుజ్జీ
భయమే అన్నది మా బుజ్జీ
రైలుల పోతే మా బుజ్జీ
బజ్జుంటాది మా బుజ్జీ
విమానమంటే మా బుజ్జీ
ఉరుకుతు వచ్చే మా బుజ్జీ

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

(ఆ) గేయంలోని బొమ్మలు చూసి ఎవరెవరున్నారో, ఏం చేస్తున్నారో చెప్పండి.



(ఇ) మీరు బస్సు ఎక్కి ఏ ఏ ఊర్లు పోతారు?

(ఈ) రైలు, బస్సు, విమానం కాక ఇంకా ఏ ఏ వాహనాల్లో ప్రయాణం చేస్తారు?



(ఉ) కింది బొమ్మ చూసి ప్రశ్నలకు జవాబులు చెప్పండి.



1. ఆటోలు, బస్సులు లేకముందు ఏ వాహనాల్లో ప్రయాణం చేసేవారు?
2. ఇప్పుడు మీరు ఏయే వాహనాల్లో ప్రయాణం చేస్తున్నారు?

## చదువండి

(అ) "బస్సుల పోతే మా బుజ్జీ భయమే అన్నది మా బుజ్జీ" అనే వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నవో గుర్తించండి.

(ఆ) కింది పదాలు తప్పులు లేకుండా ధారాళంగా చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| మచ్చ | కచ్చకాయలు | లచ్చన్న | బజ్జీలు | పచ్చిక |
| పిచ్చుక | గచ్చు | గజ్జెలు | కుచ్చులు | నిచ్చెన |
| బుజ్జి | పుచ్చులు | గుజ్జు | బచ్చలికూర | విస్సన్న |
| అస్సాం | సరస్సు | లస్సీ | బుస్సీ | బస్సు |

SCERT TELANGANA

(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాలలో తేడా చెప్పండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | నిచెన | - | నిచ్చెన | 4. | వయసు | - | వయస్సు |
| 2. | పిచుక | - | పిచ్చుక | 5. | గజెలు | - | గజ్జెలు |
| 3. | బసు | - | బస్సు | 6. | బుజిమేక | - | బుజ్జిమేక |

(ఈ) పదాలు జతపరిచి వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| 1. | పూలసజ్జలో | గాలి తుస్సుమన్నది. |
| 2. | బస్సు టైరులో | ముద్దబంతి పూలు ఉన్నవి. |
| 3. | పంటచేలో | పట్టుచీర ఉన్నది. |
| 4. | అట్టపెట్టెలో | పైరు వేశారు. |



పూలసజ్జలో ముద్దబంతి పూలు ఉన్నవి.



## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతం రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చ | చ్చ | చ్చా | | | | | | | | | | | | |
| జ | జ్జ | జ్జా | | | | | | | | | | | | |
| స | స్స | స్సా | | | | | | | | | | | | |

ఉదా: బుజ్జి


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

**(ఆ) కింది వాక్యాలలో బొమ్మలకు బదులు పదం ఉంచి వాక్యాలు రాసి చదవండి.**

1. ఎర్ర  వచ్చింది. ........................................


2. తాత  విరిగింది. ........................................

3.  బజ్జీలు కారంగా ఉంటాయి. ........................................

4. కట్టె  గట్టిగా ఉంటుంది. ........................................

5. పాప కాలి  ఘల్లుమన్నాయి. ........................................

**(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో వచ్చే పదాలు రాయండి.**



ఉదా: పిట్ట

| | | | |
|---|---|---|---|
| స | బొ | మ | పి |
| స్సు | గ | మ్చు | బు |
| చ్చి | క | బ | జ్జ |
| ప | ట్ట | జ్జి | చ్చ |

**(ఈ) కింది ఉదాహరణలు చూడండి. అట్లాంటి వాక్యాలు రాయండి.**

ఉదా: మల్లెపూవు తెల్లన

1. ______ తెల్లన
2. ______
3. ______

ఉదా: ముద్దబంతి పచ్చన

1. ______ పచ్చన
2. ______
3. ______

SCERT TELANGANA

(ఉ) కింది పదాలు జతపరిచి సొంతవాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| భోజనం | గూడు | ఉదా: రవి భోజనం చేయాలని హోటలుకు పోయాడు. |
| కాకి | హోటలు | ............................................ |
| పులి | పంటలు | ............................................ |
| వానలు | నీడ | ............................................ |
| కథలు | జంతువు | ............................................ |
| చెట్టు | పుస్తకం | ............................................ |



## సృజనాత్మకత

కింది గేయాన్ని చదువండి. పొడిగించి రాయండి.



వచ్చె వచ్చె మామ వచ్చె

వచ్చిన మామ గజ్జెలు తెచ్చె

వచ్చె వచ్చె తాత వచ్చె

వచ్చిన తాత........................................

వచ్చె వచ్చె............................................

వచ్చిన ..............................................

..........................................................





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



పాఠం

# 10. బుక్కెడంత బువ్వ (ఎ, ఒ)

కలకలా ఉడికేది కాకరకాయ
సిటసిటా ఉడికేది సిక్కుడుగాయ
నానుతూ ఉడికేది నల్ల వంకాయ
తేలుతూ ఉడికేది తెల్ల వంకాయ
బిరబిరా ఉడికేది ఈ బీరకాయ
దోరగా ఉడికేది ఆ దొండకాయ
ఆలిసెంగ ఉడికేది అనపకాయ
పప్పుతో పదహారు కూరల్లుజేసి
సిక్కుడూ బువ్వేసి సిరిపల్లెం తోమి
కాకరా పువ్వేసి గంగాళం తోమి
బుక్కెడంత బువ్వ సారెడంత నెయ్యి
సుట్టుపంటి కూరల్ల నడుమ బువ్వుంది
తినిపోర నా కొడుక తినిపోర తండ్రీ
తినిపోవే నా బిడ్డ తినిపోవె తల్లీ!



SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) బొమ్మలో మీరు చూసిన వాటి గురించి చెప్పండి.

(ఇ) మీ ఊర్లో ఏ ఏ కూరగాయలు దొరుకుతాయి? వాటిని ఎక్కడ అమ్ముతారు?

(ఈ) నీకు ఏ కూరంటే ఇష్టం? ఎందుకు?




## చదువండి

(అ) బిర బిరా... ఇట్లాంటి ప్రాసపదాలు గేయంలో ఉన్నవి. ఆ పదాలున్న వాక్యాలు చదువండి. వాటి కింద గీత గీయండి.

(ఆ) కింది పదాలు చదువండి. ్క , ్వ ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| అక్క | ముక్కు | తవ్వ | నువ్వులు |
| వక్క | ఉక్కు | గువ్వ | కవ్వం |
| మక్కా | తక్కెడ | తువ్వాలు | దువ్వెన |
| ఎక్కాలు | బొక్కెన | జువ్విచెట్టు | బువ్వ |
| సిక్కుడు | బుక్కెడు | నవ్వు | పువ్వు |





(ఇ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదువండి.

| | | | |
|---|---|---|---|
| 1. చికుడు | - చిక్కుడు | 5. బువ | - బువ్వ |
| 2. బుకెడు | - బుక్కెడు | 6. ముకు | - ముక్కు |
| 3. నక | - నక్క | 7. మువ | - మువ్వ |
| 4. కుక | - కుక్క | 8. దువెన | - దువ్వెన |





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

**(ఈ) కింది గేయం చదువండి. అభినయం చేసి చూపండి.**



చక్కని చుక్క మా అక్క
చుక్కల అంగీ తొడిగింది
తలను చక్కగ దువ్వింది
పువ్వుల మాలను పెట్టింది
రవ్వల హారం వేసింది

**(ఉ) కిందివాటిలో పదాల వరుసను సరిచేసి వాక్యాలు రాయండి.**



(1) లలిత లెక్కపెట్టింది గవ్వలు

(2) తల కావాలి దువ్వేన దువ్వుకోడానికి

(3) రంగన్న ఎక్కి చెట్టు తెంపాడు కాయలు

(4) పుట్టింది ఆవుకు దూడ

(5) అవ్వ కవ్వంతో చిలికింది పెరుగు.

(1) ------------------------------------

(2) ------------------------------------

(3) ------------------------------------

(4) ------------------------------------

(5) ------------------------------------



## రాయండి

**(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతాలు రాయండి. అవి ఉండే పదాలు రాయండి.**

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్క | క్కా | | | | | | | | | | | | |
| వ్వ | వ్వా | | | | | | | | | | | | |

ఉదా: అక్క ______ ______ ______

______ ______ ______ ______

______ ______ ______ ______



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

(ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| బు | ము | కు | కొ |
| గు | వ | ఉ | వ్వ |
| క్క | క్కు | వ్వు | ఎ |
| న | అ | ర | చె |

ఉదా: అవ్వ

(ఇ) బొమ్మలో కనిపిస్తున్న కూరగాయలు చూడండి.
వాటి పేర్లతో వాక్యాలు రాయండి.



ఉదా: మా అమ్మ గుమ్మడికాయ కూర వండింది

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఈ) కింది పదాలలో ఒత్తులు లేవు. ఒత్తులు చేర్చి ఆ పదాలతో సొంత వాక్యాలు రాయండి.

ఉదా: బుట బుట్ట : బుట్టలో పూలు ఉన్నవి.

1. జలెడ ................ : ................................................

2. చకెర ................ : ................................................

3. నవు ................ : ................................................

4. బజీ ................ : ................................................

5. గువ ................ : ................................................

## సృజనాత్మకత

కింది గేయాన్ని చదువండి. పొడిగించి గీతలలో రాయండి.

బంతిపువ్వు భారతికంట.

చామంతి పువ్వు చెల్లెలికంట.

తామర పువ్వు తమ్ముడికంట.

మందార పువ్వు మా అక్క కంట.



................................................................................

................................................................................

................................................................................

................................................................................

................................................................................

................................................................................

................................................................................


................................................................................



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 11. ముత్యాల చెమ్మ చెక్క ( ్మ, ్క )



చెమ్మ చెక్క చారడేసి మొగ్గ
అట్లు పొయ్యంగ ఆరగించంగ
ముత్యాల చెమ్మ చెక్క ముగ్గు లెయ్యంగ
రత్నాల చెమ్మ చెక్క రంగులెయ్యంగ
పగడాల చెమ్మ చెక్క పందిరెయ్యంగ
సీతమ్మ చెయ్యి రాముడందుకోంగ
సీతారాముల పెండ్లి చూసి వద్దాం రండి
మా ఇంట్లో పెండ్లి మళ్ళీ వద్దాం రండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వినండి - మాట్లాడండి



(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.


(ఆ) పాఠంలోని బొమ్మలో పిల్లలు ఏంచేస్తున్నారో చెప్పండి?

(ఇ) మీ స్నేహితులతో ఆటలాడేటప్పుడు పాడే పాటలు కొన్ని పాడండి.

(ఈ) మీరు ఎప్పుడయినా అట్లు తిన్నారా? మీ అమ్మ అట్లు ఎట్లా చేస్తుందో చెప్పండి?

(ఉ) మీకు నచ్చిన ఆట ఏది? అది ఎట్లా ఆడుతారు?

## చదువండి



(అ) కింది పదాలు చదువండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నవో గుర్తించి వాటి కింద గీత గీయండి.

| | | |
|---|---|---|
| చెమ్మచెక్క | సీతమ్మ | పందిరెయ్యంగ |
| రంగులెయ్యంగ | చెయ్యి | పొయ్యంగ |

(ఆ) కింది పదాలు చదువండి. ్మ, ్య ఒత్తులున్న అక్షరాలకు '◯' చుట్టండి.



| | | | |
|---|---|---|---|
| అమ్మ | అమ్మాయి | కొయ్య | ఉయ్యాల |
| గుమ్మి | కమ్మీలు | నెయ్యి | వెయ్యి |
| తమ్ముడు | తుమ్మెద | నుయ్యి | గొయ్యి |
| కొమ్ములు | నిమ్మకాయ | పొయ్యి | అయ్య |
| దిమ్మిస | తుమ్ములు | చిలుకొయ్య | కయ్యం |



(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడా గమనిస్తూ చదువండి.



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | అమ్మ | - | అమ | 4. | కొయ్య | - | కొయ |
| 2. | కమ్మలు | - | కమలు | 5. | బియ్యం | - | బియం |
| 3. | తమ్ముడు | - | తముడు | 6. | ఉయ్యాల | - | ఉయాల |

SCERT TELANGANA

(ఈ) **కింది పేరా చదువండి. వాక్యాలలోని ఖాళీలు పూరించండి.**

శివ బడి నుండి వచ్చాడు. ఆకలైతున్నది, అన్నం పెట్టుమని అమ్మను అడిగాడు. బియ్యం కడిగి పొయ్యి మీద పెట్టానని వాళ్ళమ్మ చెప్పింది. అంతసేపు తమ్ముడితో ఆడుకోమన్నది. శివ తమ్ముడితో ఆడుకొంటున్నాడు. కొద్దిసేపటికి అమ్మ నెయ్యి వేసిన అన్నం తెచ్చింది. పప్పు కలిపి పెట్టింది. అన్నం కమ్మగా ఉన్నది. శివ సంతోషంతో తిన్నాడు.

1. శివ ..................... తో ఆడుకొంటున్నాడు.
2. అమ్మ ................... వేసిన అన్నం తెచ్చింది.
3. అన్నం .............. గా ఉన్నది.
4. శివ సంతోషంతో .....................

(ఉ) **కింది వాక్యాలు తప్పులు లేకుండా ధారాళంగా చదువండి.**

ఆదివారం అరుణ ఆడుకుంటుంటే
అమ్మ రమ్మని పిలిచింది
ఎందుకు అని అడిగింది
నిమ్మకాయలు తేవడానికి అన్నది
ఎందుకు అని అడిగింది
పులిహోర చేయడానికి అన్నది
పులిహోర తింటే ఎంత కమ్మగుంటదో!



(ఊ) **కింది వాక్యాలలో సరైన పదం ఉంచి రాయండి.**

(నాయనమ్మ, అమ్మమ్మ, తాత, చిన్నాన్న)

1. అమ్మకు అమ్మను ............................ అంటారు.
2. నాన్నకు అమ్మను.......................................... అంటారు.
3. నాన్నకు నాన్నను ........................................... అంటారు.
4. ..................................అంటే నాన్నకు తమ్ముడు.

SCERT TELANGANA

## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతాలు రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మ్మ | మ్మా | | | | | | | | | | | | |
| య్య | య్యా | | | | | | | | | | | | |

1. ఉదా : అమ్మాయి
2. __________
3. __________
4. __________
5. __________
6. __________
7. __________
8. __________
9. __________
10. __________
11. __________
12. __________

(ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో కొన్ని పదాలు ఏర్పడుతాయి. వాటిని కింది గీతలలో రాయండి. ఎక్కువ పదాలు రాసినవారు విజేతలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| దే | శం | న్న | ని | ల | యం |
| వ | డ | క | మా | య | కొ |
| త | తొ | ్ర | బు | అ | య్య |
| మొ | న | చొ | ర | వ్వ | గ |
| ర | కొ | మ్మ | బ | ద్ద | ము |

1. ఉదా: కర్ర
2. __________
3. __________
4. __________
5. __________
6. __________
7. __________
8. __________
9. __________
10. __________
11. __________
12. __________
13. __________
14. __________

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

(ఇ) కింది వాక్యాలు చదువండి. జవాబులు రాయండి. ఇట్లాంటివి మరికొన్ని రాయండి.

1) పచ్చని కిరీటం పెట్టుకుంటుంది. కూరలల్ల నేనే రాణినంటుంది. ఏమిటది?..........

2) భౌ భౌ అంటుంది. ఇంటికి కాపలా ఉంటుంది. ఏమిటది? ..........................

3) ................................................ ఏమిటది? ........................

4) ................................................ ఏమిటది? ........................



## సృజనాత్మకత

**మీకు తెలిసిన పక్షుల బొమ్మలు సేకరించి అతికించండి. వాటి పేర్లు రాయండి. మీకు నచ్చిన ఒక పక్షి గురించి రాయండి.**



..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

SCERT TELANGANA

# ఆలోచన



## చదువు - ఆనందించు

1




రాము తన దోస్తులతో చెండాట ఆడుతున్నాడు. ఇంతలో చెండు ఎగిరిపోయి చెట్టుతొర్రలో పడ్డది.

2




చెండు కోసం రాము చెట్టు తొర్రలో చెయ్యి పెట్టాడు చీమలు కుట్టాయి.

3




రాముకు తెలివైన ఆలోచన వచ్చింది.

4




సర్వతో నీళ్ళు తెచ్చి తొర్రలో పోశాడు. చెండు పైకి తేలింది.

5



పిల్లలు రాము తెలివికి మెచ్చుకున్నారు.

SCERT TELANGANA



పాఠం

# 12. ఎఱ్ఱా డబ్బాల బండి (బ, ళ)

ఎఱ్ఱా ఎఱ్ఱని బండి ఎఱ్ఱా డబ్బాల బండి
ఎఱ్ఱాని బండెక్కి ఏమేమి తెద్దాం?
కాళ్ళకు గజ్జెలు కళ్ళకు కాటుక
తెల్లా తెల్లని బండి తెల్లా డబ్బాల బండి
తెల్లాని బండెక్కి ఏమేమి తెద్దాం?
వేళ్ళకు రింగులు గోళ్ళకు రంగులు
నల్లా నల్లని బండి నల్లా డబ్బాల బండి
నల్లాని బండెక్కి ఎక్కడికి పోదాం?
నేరెళ్ళ ఊరిలోని పెళ్ళికి పోదాం
పచ్చా పచ్చాని బండి పచ్చా డబ్బాల బండి
పచ్చాని బండెక్కి ఎక్కడికి పోదాం?
సంబురంగ మళ్ళీ మనూరికొద్దాం



SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి?

(ఆ) బొమ్మలో ఏమేం కనిపిస్తున్నాయి? వాటి గురించి చెప్పండి?

(ఇ) మీరు ఎప్పుడైనా రైలు ఎక్కారా? ఎక్కడికి పోయారు? ఎట్లా అనిపించింది?

(ఈ) మీరు ఎప్పుడైనా ఊరికి పోతారా? ఎట్లా పోతారు?





## చదువండి

(అ) గేయంలో ఒకే పదం రెండు సార్లు పక్క పక్కన రావడం చూశారు కదా! అట్లాంటి పదాలు ఏమున్నవో చదువండి. వాటి కింద గీత గీయండి.

ఉదా: ఎర్రా ఎర్రని

(ఆ) కింది పదాలు తప్పులు లేకుండా చదువండి. ్బ, ్ళ ఒత్తులున్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| కొబ్బరి | రుబ్బడం | బిళ్ళ | కాళ్ళు |
| డబ్బ | గబ్బిలం | పెళ్ళి | వేళ్ళు |
| సిబ్బి | పబ్బతి | నీళ్ళు | గోళ్ళు |
| సబ్బు | మబ్బు | గొళ్ళెం | పళ్ళెం |
| దెబ్బలు | డబ్బులు | గుళ్ళో పెళ్ళి | తొక్కుడు బిళ్ళ |



(ఇ) పదాలలో కింద గీత గీసిన అక్షరాలలోని తేడా చెప్పండి.

పెళి - పెళ్ళి    కళు - కళ్ళు    నీళు - నీళ్ళు

సబు - సబ్బు    రుబడం - రుబ్బడం    కొబరి కాయ - కొబ్బరికాయ

(ఈ) కింది ఖాళీలలో సరైన పదం ఉంచి చదువండి. రాయండి.

గబ్బిలం, గొళ్ళెం, కొబ్బరినీళ్ళు, కళ్ళు



1. ................................. చీకటిలో తిరుగుతుంది.
2. తలుపునకు ................................................ ఉంటుంది.
3. ఎండాకాలంలో ........................................... తాగితే మంచిది.
4. పిల్లి .................................... చీకటిలో మెరుస్తాయి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

(ఉ) కింది పేరా చదువండి. ప్రశ్నలు అడగండి. రాయండి.

అవ్వ అంగడికి పోయింది. ఉదా: అవ్వ ఎక్కడికి పోయింది?


అవ్వ బెల్లం తెచ్చింది. ..............................................

అవ్వ కుడుములు చేసింది. ..............................................

ఇంతలో పిల్లి వచ్చింది. ..............................................

పిల్లి కుడుములు మెక్కింది. ..............................................

(ఊ) కింది వాక్యాలలో కొన్ని పదాలలో ఒత్తులు లేవు. ఒత్తులు చేర్చి రాయండి.



1. రూపాయి బిళపై సింహం బొమ

2. గురానికి కళెం ఉన్నది.

3. గులాబీ కొమకు ముండ్లు ఉంటాయి.

4. భోజనానికి ముందు సబుతో చేతులు కడగాలి.






## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతాలు రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ళ | ళ్ళ | ళ్ళా | | | | | | | | | | | | |
| బ | బ్బ | బ్బా | | | | | | | | | | | | |


ఉదా : బిళ్ళ



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| మ | రా | సి | నీ |
| జ | క | గ్గ | డ |
| ము | బ్బ | ర | దు |
| బ్బ | జు | జో | ళ్ళు |



ఉదా : మబ్బు

______________ ______________

______________ ______________

______________ ______________

______________ ______________

______________ ______________

______________ ______________



(ఇ) కింది వాటికి జవాబులు చెప్పండి. రాయండి. మరికొన్ని మీరు సేకరించండి.


(1) కాయ కాని కాయ జవాబు : తలకాయ

(2) కర్ర కాని కర్ర ..............................

(3) కోడి కాని కోడి ..............................


(4) మామ కాని మామ ..............................

(5) మాట కాని మాట ..............................



SCERT TELANGANA

(ఈ) బొమ్మకు తగ్గ రంగుతో జతపరచండి. దేనిది ఏ రంగో వాక్యాలలో రాయండి.



ఉదా: 1. రామ చిలుకది ఆకుపచ్చ రంగు.

2. ..............................

3. ..............................

4. ..............................

5. ..............................


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## సృజనాత్మకత

బండి బొమ్మకు రంగులు వేయండి.
దీంతో చేసే పనులు ఏవి? వాటిని రాయండి.



---------------------------------

---------------------------------


---------------------------------

---------------------------------

---------------------------------



SCERT TELANGANA



# 13. ఓ లచ్చా గుమ్మడి ( ్గ, ్డ, ్ట )

వేములు పూసే వేములు కాసే – ఓ లచ్చా గుమ్మడి
వేముల పండ్లు పక్షులు మేసే – ఓ లచ్చా గుమ్మడి
పక్షులన్నీ వాగు చేరే – ఓ లచ్చా గుమ్మడి
వాగు చేరి నీళ్లు తాగే – ఓ లచ్చా గుమ్మడి
నీళ్లు తాగి ఒడ్డుకెక్కే – ఓ లచ్చా గుమ్మడి
ఒడ్డునున్న మల్లె మొగ్గ – ఓ లచ్చా గుమ్మడి
తెంపిపెట్ట ఎవరూ లేరు – ఓ లచ్చా గుమ్మడి
తెంపిపెట్టు సత్తెమ్మత్త – ఓ లచ్చా గుమ్మడి
పంచిపెట్ట ఎవరు లేరు – ఓ లచ్చా గుమ్మడి
పంచిపెట్టు జగ్గయ్య మామ – ఓ లచ్చా గుమ్మడి

SCERT TELANGANA

## వినండి - మాట్లాడండి

(అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) పాఠంలోని బొమ్మలో ఏమేం ఉన్నాయి? వాటి గురించి చెప్పండి.

(ఇ) గేయంలో పక్షులు ఏం చేశాయి? ఏయే పక్షులు ఏమేం చేస్తాయి?

(ఈ) పక్షులు నీళ్లు ఎక్కడ తాగాయి? నీళ్లు ఇంక ఎక్కడెక్కడ ఉంటాయి?

## చదువండి

(అ) గేయంలోని వాక్యాలు చదువండి. పాఠం ఆధారంగా తర్వాత వాక్యాలు రాయండి.

వేముల పండ్లు పక్షులు మేసే - ఓ లచ్చా గుమ్మడి

...............................................

ఒడ్డునున్న మల్లె మొగ్గ - ఓ లచ్చా గుమ్మడి

...............................................

పంచిపెట్ట ఎవరు లేరు - ఓ లచ్చా గుమ్మడి

...............................................



(ఆ) పాఠం చదువండి. పాఠంలోని ఒత్తు అక్షరాల పదాలు రాయండి.

...................... ...................... ......................

...................... ...................... ......................

...................... ...................... ......................

(ఇ) కింది పదాలు స్పష్టంగా చదువండి. ్గ , ్డ , ్త ఒత్తులున్న అక్షరాలకు ' ◯ ' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| బుగ్గ | లగ్గం | బిడ్డ | మెత్త | మత్తడి | ముత్తాత |
| అగ్గి | బుగ్గి | లడ్డు | ఒడ్డాణం | పత్తి | సుత్తి |
| ముగ్గు | బొగ్గు | గడ్డి | వడ్డీ | పొత్తు | వత్తులు |
| అగ్గువ | మగ్గం | గుడ్డు | గడ్డం | కత్తెర | ఎత్తు |
| పగ్గం | మొగ్గ | ఎక్కబుడ్డి | పచ్చగడ్డి | పువ్వుల గుత్తి | అగరుబత్తి |



SCERT TELANGANA

(ఈ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడాను చెప్పండి.


| | | |
|---|---|---|
| అగి - అగ్గి | గడపార - గడ్డపార | బుగ - బుగ్గ |
| ఒడాణం - ఒడ్డాణం | అగువ - అగ్గువ | కబడీ - కబడ్డీ |
| బతాయి - బత్తాయి | వితనం - విత్తనం | గిత - గిత్త |

(ఉ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి. చదువండి.

1. ఆవు .................... తింటుంది.



2. నాయన చెల్లెలిని ................ అంటారు.



3. కుంపటిలో ......................... వేస్తారు.

4. ఇంటిముందు .................... పెడతారు.

5. బట్టలను .................... తో కత్తిరించాలి.





రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతాలు రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ్ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గ్గ | | | | | | | | | | | | | |
| డ్డ | | | | | | | | | | | | | |
| త్త | | | | | | | | | | | | | |

ఉదా : గడ్డి



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


SCERT TELANGANA

(ఆ) గళ్ళలోని అక్షరాలతో కొత్త పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| సి | త్తి | క | కొ |
| త | గ | గ్గి | డ్డ |
| డ్డి | గు | డ్డు | గ్గు |
| అ | బొ | త్త | సు |


ఉదా : కత్తి


(ఇ) కింది బొమ్మల పేర్లు రాయండి. వాటితో వాక్యాలు రాయండి.

1 

2 

3 

4 

5 

6 

1. అమ్మ అందంగా ముగ్గు వేసింది.
2. 
3. 
4. 
5. 
6. 


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

(ఈ) కింది పదాలు జతచేయండి. వాటితో వాక్యాలు రాయండి.

| | |
|---|---|
| కొత్త | బియ్యం |
| చెత్త | బజ్జి |
| దొడ్డు | కుండ |
| తాత | బుట్ట |
| కమ్మని | బొగ్గు |
| కర్ర | దగ్గు |


ఉదా: కొత్త కుండలో నీళ్ళు చల్లగా ఉంటాయి.

..........



## సృజనాత్మకత

కింది బొమ్మ ఆధారంగా కథ చెప్పండి. రాయండి.



..........

SCERT TELANGANA



పాఠం

# 14. కాళ్ళా గజ్జా

కాళ్ళాగజ్జా – కంకాళమ్మా
వేగూచుక్కా – వెలగామొగ్గ
మొగ్గాకాదు – మోదుగ నీడ
నీడా కాదు – నిమ్మల బాయి
బాయీ కాదూ – బచ్చలి కూర
కూరా కాదు – గుమ్మడి పండు
పండూ కాదూ – పాపాయి కాళ్ళు
కాళ్ళూ తీసి – కడగా పెట్టు



SCERT TELANGANA

## వినండి - మాట్లాడండి

(అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) పొలంలోని బొమ్మను చూసి, ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.

(ఇ) మీ ఊర్లో ఏ ఏ ఆకుకూరలు పండిస్తారు?

(ఈ) గుమ్మడి కాయతో ఏమేం చేస్తారు?



## చదవండి

(అ) గేయంలోని ఒత్తు పదాలు గుర్తించి, వాటి కింద గీత గీయండి.

(ఆ) కింది పదాలు చదవండి. దానికి సరిపోయే ఒత్తును చేర్చి తిరిగి రాయండి, చదవండి.

| | | | |
|---|---|---|---|
| కుక ______ | మొగ ______ | పచని ______ | గజెలు ______ |
| మెటెలు ______ | లడు ______ | అతరు ______ | అదం ______ |
| అనం ______ | పపు ______ | రబరు ______ | అమ ______ |
| అనయ ______ | చెటు ______ | తెలని ______ | గవలు ______ |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

**(ఇ) కింది పేరా చదువండి. వాక్యాలు పూర్తి చేయండి.**

ఒక చెట్టుపై రెండు పావురాలు ఉండేవి. ఒక వేటగాడు పొద్దున్నే వేటకు పోయి పావురాలు ఉన్న చెట్టు కింద వలవేసి కూర్చున్నాడు. అతని వలలో ఒక పావురం చిక్కింది. వెంటనే వలలోని పావురాన్ని పట్టుకున్నాడు. అది చూసి రెండో పావురం నా స్నేహితున్ని వదిలి నన్ను కూర వండుకో అని బతిమిలాడింది, ఏడ్చింది.

అది చూసి వేటగాడు తన చేతిలో ఉన్న పావురాన్ని విడిచిపెట్టాడు. పావురాలు ఆనందంతో చెట్టుపైకి ఎగిరిపోయాయి.. మీది చాలా గొప్ప స్నేహం అని పావురాలతో చెప్పి వేటగాడు ఇంటికి పోయాడు.



1. ...................... ............ . పావురం చిక్కింది.
2. ...................................................... పావురాన్ని పట్టుకున్నాడు.
3. వేటగాడు తన చేతిలో ఉన్న ..................................................
4. పావురాలు ఆనందంతో ..................................................

**ఈ) కింది పదాలు చదువండి. అందులో తప్పుగా ఉన్న పదాన్ని గుర్తించి '◯'చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| చక్కెర | చక్కెర | చక్కైర | చక్కెర |
| మగ్గం | మగ్రం | మగ్గం | మగ్గం |
| బొమ్మలు | బొమ్మలు | బొమ్మలు | బొమ్నలు |
| మెట్టెలు | మెట్టెలు | మెట్లెలు | మెట్టెలు |

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

(ఉ) కింది సామెతలను ధారాళంగా చదువండి. అందులోని ఒత్తు పదాలు రాయండి.

- అప్పు చేసి పప్పుకూడు. ________ ________
- ఒక్క దెబ్బకు రెండు పిట్టలు. ________ ________ ________
- కుక్క కాటుకు చెప్పు దెబ్బ. ________ ________ ________
- కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు. ________ ________ ________



## రాయండి

(అ) కింది అక్షరాలకు ఒత్తులు రాయండి.

| క | గ | త | ప | ర | చ | య | ద | ల | ట | మ | బ | న | జ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ్క | ్గ | | | | | | | | | | | | |
| క్క | గ్గ | | | | | | | | | | | | |

పై ఒత్తులు ఉండే రెండక్షరాల పదాలు రాయండి.

ఉదా : కుక్క ________ ________ ________


మొగ్గ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

(ఆ) కింది వాక్యాలలో బొమ్మలకు బదులుగా పదాలు ఉంచి వాక్యాలు చదువండి, రాయండి.

1.  తోని నీళ్ళు చేదుతాం. ________

2. గోడకు  వేసి ఉన్నది. ________

3.  తో కూర చేస్తాం. ________

4. కాళ్ళకు  పెట్టుకుంటాం. ________

SCERT TELANGANA

(ఇ) కింది జంట పదాలు చదవండి. వాటితో వాక్యాలు రాయండి.

ఉదా: మెల్లమెల్లగా ........ నేను మెల్ల మెల్లగా నడిచాను. ........


1. కొత్త కొత్తగా ..........................................................

2. అప్పుడప్పుడు ..........................................................

3. ఘల్లుఘల్లున ..........................................................

4. జల్లు జల్లుగా ..........................................................

(ఈ) బడికి సంబంధించిన పదాలు రాయండి. వాటితో వాక్యాలు రాయండి.






**సృజనాత్మకత**

మీ గురించి పరిచయం చేసుకొండి.

నా పేరు ..........................................................

మా నాన్న పేరు ..........................................................

మా అమ్మపేరు..........................................................

నేను ..................................తరగతి చదువుతున్నా.


నాకు ...........................................రంగు అంటే ఇష్టం.

నాకు ....................................ఆట అంటే ఇష్టం.

నేను రోజూ ..........................................................

SCERT TELANGANA





పాఠం

# 15. తెలంగాణ రాష్ట్రం

తెలంగాణ రాష్ట్రం జూన్ 2, 2014న ఏర్పడింది. పది జిల్లాలతో కూడిన మన తెలంగాణ, భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది (ప్రస్తుతం మన రాష్ట్రంలో 31 జిల్లాలు ఉన్నాయి). ఆ రోజు మనందరికి పండుగ రోజు. ప్రజలంతా సంతోషంతో ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. పటాకులు పేలుస్తూ, మిఠాయిలను పంచుకుంటూ, రంగులను చల్లుకుంటూ, ఎంతో ఉత్సాహంగా ఊరేగింపులు తీశారు.

మన తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాలలో ఆ రోజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయగీతం పాడుతూ అందరు జెండాకు వందనం చేశారు. తెలంగాణ పాటలు, దేశభక్తి గేయాలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

మన తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది పోరాటాలు చేశారు. ఎంతో మంది ప్రాణాలను కూడా అర్పించారు. వాళ్లందరి త్యాగంతోనే మన తెలంగాణ ఏర్పడింది. అందుకే మనం కలిసి నడుద్దాం, బంగారు తెలంగాణని నిర్మించుకుందాం.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## వినండి - మాట్లాడండి

(అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజున ఏం చేస్తారు?

(ఆ) మీరు మీ బడిలో పాడే దేశభక్తి గేయం పాడండి.

(ఇ) తెలంగాణ వచ్చిన రోజు సంబురాలను జరుపుకున్నట్లు, ఇంకా ఏ సందర్భాలలో జరుపుకుంటాం?

(ఈ) జాతీయ జెండాను మీ ఊరిలో ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడ ఎగురవేస్తారు?



## చదువండి

(అ) కింది పదాలు పాఠంలో ఎక్కడెక్కడ ఉన్నవో గుర్తించండి.

తెలంగాణ, మిఠాయిలు, జాతీయగీతం, హైదరాబాదు, త్యాగం

(ఆ) పాఠంలో ఒత్తు అక్షరాలు వచ్చిన పదాలు చదువండి. వాటి కింద పెన్సిల్‌తో గీత గీయండి.

(ఇ) పాఠంలో ఒక అక్షరానికి అదే అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు ఏవి? ఒక అక్షరానికి వేరే అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు ఏవి? పట్టికలో రాయండి.

| అదే ఒత్తు | వేరే ఒత్తు |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |

SCERT TELANGANA

(ఈ) కింది పదాలు చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| పాలపిట్ట | కట్క | ఉషస్సు | ఉత్సాహం | శబ్దం |
| అవ్వ | సర్వ | చెల్లెలు | దగ్గ | అర్థం |
| పొట్లకాయ | పొట్టేలు | రిజిస్టరు | రత్నం | సూర్యుడు |
| ఉయ్యాల | చక్కెర | రాట్నం | దువ్వెన | పర్వతం |
| పుస్తకం | ఖర్చు | కల్పన | గుమ్మడికాయ | జమ్మి చెట్టు |
| కర్పూరం | కల్యాణం | బల్బు | రాత్రి | చక్రం |
| పద్మ | ఖడ్గం | వస్తువులు | పల్లీలు | గట్క |
| గుడ్లగూబ | కచ్చురం | కట్లపాము | ముర్కులు | కల్వం |

పై పదాలలో ఒక అక్షరానికి అదే అక్షరం ఒత్తుగా వచ్చినవి ఏవి? గీత గీయండి.

అదే విధంగా ఒక అక్షరానికి వేరే అక్షరం ఒత్తుగా వచ్చినవి ఏవి? '◯'చుట్టండి.

(ఉ) కింది పదాలు చూడండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

**1.** నిద్ర **2.** వస్త్రం

- నిద్ర అనే పదంలో ఒత్తున్న అక్షరం ఏది? ..............................
- 'ద్ర'లో ఎన్ని ఒత్తులు ఉన్నాయి? ..............................
- 'ద్ర' లో ఉన్న ఒత్తు ఏది? ..............................
- రెండవ పదంలో ఒత్తులున్న అక్షరం ఏది? ..............................
- 'స్త్ర' లో ఎన్ని ఒత్తులు ఉన్నాయి? ..............................
- 'స్త్ర' లో ఉన్న ఒత్తులు ఏవి? ..............................

(ఊ) కింది పదాల్లో రెండేసి ఒత్తులున్న అక్షరాలున్నాయి. వాటిని చదువండి.
రెండేసి ఒత్తులున్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| వస్త్రం | రాష్ట్రం | ఇస్త్రీ | అస్త్రం | ఉష్ట్రపక్షి |
| మేస్త్రి | శాస్త్రం | జ్యోత్స్న | దస్త్రం | స్వాతంత్ర్యం |

SCERT TELANGANA



## రాయండి

**(అ) కింది వాక్యాలలో గీత గీసిన పదం తప్పుగా ఉన్నది. సరైన ఒత్తు చేర్చి గీతల్లో రాయండి.**

1. టీచర్ పాఠాలు <u>నేరుతారు</u> ( ్ప, ్త, ్న )

....................................................................................................

....................................................................................................

2. బండికి <u>చకాలు</u> ఉన్నవి. ( ్క ్ర, ్గ )

....................................................................................................

....................................................................................................

3. శివ కథల <u>పుసకం</u> చదివాడు. ( ్య, ్మ, ్త )

....................................................................................................

....................................................................................................

4. <u>పరు</u> లో డబ్బు దాచుకుంటారు. ( ్న, ్స, ్మ )

....................................................................................................

....................................................................................................

**(ఆ) మీ మిత్రుడి గురించి తెలుసుకొని రాయండి.**

1. పేరు ....................................................................................
2. అమ్మ పేరు ....................................................................................
3. నాయన పేరు ....................................................................................
4. ఊరి పేరు ....................................................................................
5. ఇష్టమైన పువ్వు ....................................................................................
6. ఇష్టమైన రంగు ....................................................................................
7. ఇష్టమైన ఆట ....................................................................................

SCERT TELANGANA

(ఇ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| తూర్పున | ఏనుగు | చదివాడు |
| కాకి | ఛత్రి | ఉదయిస్తాడు |
| సర్కస్‌లో | వార్తా పత్రిక | పెట్టింది |
| వర్షానికి | గుడ్లు | వాడాలి |
| తాత | సూర్యుడు | ఉన్నది |

1. తూర్పున సూర్యుడు ఉదయిస్తాడు.
2. ....................................
3. ....................................
4. ....................................
5. ....................................




## సృజనాత్మకత

కింది బొమ్మకు రంగులు వేయండి. దాని గురించి రాయండి.



SCERT TELANGANA



పాఠం


# 16. తెలివైన రాణి

ఆదివారం బడికి సెలవు. రాణి తోటలోని జామచెట్టు కింద ఆడుకుంటున్నది. జామచెట్టుకి చాలా పండ్లు ఉన్నాయి. వాటిని తినాలనుకున్నది. జామపండ్లు చేతికి అందుతలేవు. పైకి ఎగిరింది. ఐనా అవి అందలేదు. మళ్ళీ ఎగిరింది. ఐనా అందలేదు. చెట్టు మీది చిలకమ్మ చూస్తున్నది.

చెట్టుపై నుంచి "పాపా! ఎందుకట్లా ఎగురుతున్నావు?" అని అడిగింది. రాణి "నాకు జామపండ్లు కావాలి" అన్నది. "నీకు పండ్లు కావాలా? ఇస్తా, కానీ నేనడిగే ప్రశ్నలకు నువ్వు జవాబులు చెబితే నీకు జామపండ్లు ఇస్తా!' అన్నది చిలకమ్మ. అందుకు పాప సరేనన్నది. చిలకమ్మ అడుగడం మొదలు పెట్టింది.

SCERT TELANGANA

**చిలకమ్మ :** చాప చుట్టలేం, పైసలెంచలేం ఏమిటో చెప్పు?



**రాణి :** ఆకాశం, నక్షత్రాలు.

**చిలకమ్మ :** అందమైన చెరువులో ముద్దొచ్చే పిట్ట. మూతి బంగారం, తోకతో నీళ్ల తాగు.

**రాణి :** దీపం.

**చిలకమ్మ :** తోక లేని పిట్ట తొంభై కోసులు పోతుంది.

**రాణి :** ఉత్తరం.

**చిలకమ్మ :** పడగ విప్పిన బాటసారి పైలంగా పోతాడు. ఎండకు, వానకు లొంగడు, గాలికి గడగడ వణుకుతాడు.

**రాణి :** ఛత్రి.

**చిలకమ్మ :** ముక్కు మీద కెక్కు, ముందర చెవులు నొక్కు, జారిందంటే పుటుక్కు.

**రాణి :** కండ్లద్దాలు.


“చిన్నదానివైనా తెలివిగా జవాబులు చెప్పావు. ఇక నుంచి నీకు నాకు సోపతి. ఇవిగో జామపండ్లు” అంటూ చిలకమ్మ జామపండ్లను రాణికి ఇచ్చింది. రాణి చానా సంతోషంగా ఆ పండ్లను తిన్నది.





SCERT TELANGANA

## వినండి - మాట్లాడండి



(అ) కథను సొంతమాటల్లో చెప్పండి.

(ఆ) రాణికి జామపండు ఇష్టం కదా! మీకు ఇష్టమైన పండ్లను చెప్పండి.

(ఇ) ఒకరు రాణి లాగా - మరొకరు చిలుక లాగా అభినయం చేయండి.

(ఈ) చిలుకమ్మ జామపండ్లు రాణికి ఇచ్చింది కదా! మీరు మీ స్నేహితులకు ఎట్లాంటి సహాయం చేస్తారో చెప్పండి.

## చదువండి

(అ) కింది పొడుపు కథలు చదువండి. వాటిని జవాబులతో జతపరచండి.



1. అందమైన చెరువులో ముద్దొచ్చే పిట్ట
మూతి బంగారం తోకతో నీళ్లు తాగు.



2. పడగ విప్పిన బాటసారి పైలంగ పోతాడు.
ఎండకు, వానకు లొంగడు, గాలికి గడగడ వణుకుతాడు.



3. ముక్కు మీద కెక్కు, ముందర చెవులు నొక్కు,
జారిందంటే పుటుక్కు

(ఆ) కింది పదాలు చదువండి. వాటికి సంబంధించిన పొడుపు కథలు పాఠంలో ఉన్నవి. వాటి కింద గీత గీయండి.

1. ఉత్తరం 2. ఆకాశం, నక్షత్రాలు


(ఇ) కింది పదాలు చదువండి. పొడుపు కథలకు జవాబులు తెలుసుకొండి.

పకోడి, కుర్చీ, రంపం, సూది, గుండుసూది

1. కాళ్ళున్న కదలలేనిది ________________
2. గుడ్డు పెట్టలేని కోడి ________________
3. కన్ను ఉన్న తల లేనిది ________________
4. పళ్ళు ఉన్న నోరు లేనిది ________________
5. తల ఉన్న కళ్ళు లేనిది ________________

SCERT TELANGANA

(ఈ) కింది బొమ్మలు చూడండి. వీటికి సంబంధించిన పొడుపు కథలు ఏవో చెప్పండి.
జవాబును [ ] లో రాయండి.



పొద్దున్నే నిద్రలేస్తాడు
పగలంతా ఉరుకుతాడు
రాత్రయితే నిద్రపోతాడు
ఎవరది? ఎవరది?

[ ]





ఆకాశంలో అంబ
అంబలో చెంబు
చెంబులో పాలు
ఏమిటది? ఏమిటది?

[ ]

నేలను నాకుతుంది
మూలన కూర్చుంటుంది
ఏమిటది? ఏమిటది?

[ ]





అమ్మ అంటే కలుస్తాయి
అయ్య అంటే కలువవు
ఏమిటవి? ఏమిటవి?

[ ]

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



## రాయండి


**(అ) తప్పులు సరిచేసి రాయండి. వాటిని ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ఉదా: | ఛతి | ఛత్రి | వానాకాలంలో ఛత్రి చాలా అవసరం. |
| 1) | ఉతరం | ______ | ______________________ |
| 2) | సుది | ______ | ______________________ |
| 3) | చిలకమ | ______ | ______________________ |
| 4) | నక్షతాలు | ______ | ______________________ |

**(ఆ) కింది బొమ్మలు చూడండి. వాటికి పొడుపు కథలు రాయండి.**



ఉదా : నాకు నాలుగు కాళ్ళు ఉంటాయి.
నేను 'అంబా' అని అంటా.
నేను పాలు ఇస్తా. ఎవరినీ? ఎవరినీ?




1 ______________________
______________________
______________________



2 ______________________
______________________
______________________

SCERT TELANGANA



③ ______________________

______________________

______________________



④ ______________________

______________________

______________________

(ఇ) కింది గళ్లలోని పదాలను చదువండి. ఒక్కో వాక్యంలో ఏవైనా రెండు పదాలు వచ్చే విధంగా వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| రైలు | కాకి | పాము | బడి |
| గంట | మామిడి | ఊరు | పాట |
| దేవుడు | పడగ | బుట్ట | దీపం |
| సీత | ఎద్దు | చెట్టు | బండి |

1. సీత పాట పాడింది.
2. ........................................
3. ........................................
4. ........................................
5. ........................................
6. ........................................

(ఈ) ఆదివారం / సెలవు రోజున మీరు ఏమేం పనులు చేస్తారో నాలుగైదు వాక్యాలలో రాయండి.

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - -


- - - - - - - - - - - - - - - - - - - - - - - -

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

**సృజనాత్మకత**

చిలుక బొమ్మ గీయండి. రంగులు వేయండి.
దాని గురించి 4 వాక్యాలు రాయండి.



---

---

---





---










SCERT TELANGANA



పాఠం

# 17. కోడిపిల్ల

ఒక ఊరిలో  ,  సోపతిగా ఉండేవి.  అంటే  లకు భయం ఉండేది కాదు.   తోని బాగ ఆడుకొనేవి.

ఒకనాడు  ఒకటి  నుండి తప్పిపోయింది. అది భయంతో అటూ ఇటూ తిరుగుతున్నది. దానిని ఒక  చూసింది.  ను తినాలనుకున్నది. ఒంటరిగా ఉన్న  ను పట్టుకోవాలని  చాటున  దాక్కున్నది.  దగ్గరికి రాంగనే  చాటు నుండి  ముందుకు దుంకింది.  వెనకనే  కూడా ఉన్నది.  ను చూడంగనే  పారిపోయింది.  ని  వీపు మీద ఎక్కించుకొని ఇంటికి తీసుకువచ్చింది.  ,  లు సంతోషించాయి.

TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


## వినండి - మాట్లాడండి

**(అ) కోడిపిల్ల కథ సొంత మాటల్లో చెప్పండి.**

**(ఆ) తప్పిపోయిన కోడిపిల్ల ఎందుకు భయపడింది?**

**(ఇ) కోడిపిల్లను కుక్క ఎట్లా కాపాడింది?**

**(ఈ) కథలో ఎవరు మంచివాళ్ళు? ఎందుకు?**





## చదువండి

**(అ) కింది పేరా చదువండి. సొంత మాటల్లో చెప్పండి.**

సాయంత్రం బడి వదిలారు. శివ ఇంటికి బయలుదేరాడు. దారిలో ఒక కుక్కపిల్ల కాలికి దెబ్బ తగిలి మూలుగుతూ కనిపించింది. శివ కుక్క పిల్లను ఎత్తుకొని ఇంటికి తీసుకుపోయాడు. దెబ్బకి మందువేసి కట్టు కట్టాడు. అన్నం పెట్టాడు. పాలు పోశాడు. రెండు రోజుల్లో కుక్కపిల్ల దెబ్బ మానిపోయింది. శివకు సంబురమైంది. రోజు సాయంత్రం శివ కుక్కపిల్లతో ఆడుకొనేవాడు. శివకు అదంటే ఇష్టం. దానికి శివ అంటే ఇష్టం.

**(ఆ) బొమ్మలతో కలిపి కింది పేరా చదువండి. జవాబులు చెప్పండి, రాయండి.**

ఒక రోజు ఒక  ఒక  ను పట్టుకున్నది.  నోటిలోని  జారిపోయింది.  ఏదని   ను అడిగింది. నాకు తెలియదు  ను అడగమన్నది.  నాకు తెలియదు  ను అడగమన్నది.  నాకు తెలియదు  ను అడగమన్నది.  ను అడిగితే నీ పొట్టలో ఉంటుంది చూసుకో పో! అన్నది.


1. కొంగ ఏం పట్టుకున్నది? ______________
2. కొంగ ముందుగా ఎవరిని అడిగింది? ______________
3. ఎలుక ఎవరిని అడుగుమన్నది? ______________
4. ఏనుగు ఏమని చెప్పింది? ______________
5. నీటిలో నివసించే జంతువులు ఏవి? ______________


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

(ఇ) పట్టికలోని పదాలు చదువండి. పక్షులు / జంతువులు వేరు చేసి రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఆవు | పంది | కాకి | జింక |
| పావురం | జిరాఫి | నెమలి | బాతు |
| కోడి | ఒంటె | కొంగ | పులి |
| సింహం | చిలుక | కోయిల | గాడిద |

| పక్షులు | | జంతువులు | |
|---|---|---|---|
| 1. | 5. | 1. | 5. |
| 2. | 6. | 2. | 6. |
| 3. | 7. | 3. | 7. |
| 4. | 8. | 4. | 8. |



(ఈ) కింది వాక్యాలు చదువండి. వరుసలో రాయండి.



- కాకి గుడ్లు పెట్టింది. 1...............................................
- కాకి పుల్లలు ఏరింది. 2...............................................
- గుడ్లను పొదిగింది. 3...............................................
- గూడు కట్టింది. 4...............................................
- పిల్లలు చేసింది. 5...............................................
- ఎగిరిపోయాయి. 6...............................................
- పిల్లలకు రెక్కలు వచ్చాయి. 7...............................................


SCERT TELANGANA



## రాయండి

**(అ) కింది బొమ్మలు, పదాలు కలిపి చదువండి. రాయండి.**

1.  కాటుకు  దెబ్బ. ______________________

2. కొనేది  కొసిరేది  ______________________

3. గోరంత  కొండంత వెలుగు. ______________________

4. ఎంత  కు అంతగాలి. ______________________

5.  కు  కుట్టినట్లు. ______________________

**(ఆ) కింది బొమ్మ చూడండి. దీని ఆధారంగా సొంత వాక్యాలు రాయండి.**

ఉదా: అమ్మ వంట చేస్తున్నది.

1. ....................................
2. ....................................
3. ....................................
4. ....................................
5. ....................................
6. ....................................
7. ....................................



SCERT TELANGANA


ఇ) కోడి గురించి రాయండి.

..................................................

..................................................

..................................................

..................................................



## సృజనాత్మకత

(అ) కింది పేరా చదువండి.

ఒక అడవిలో ఒక నక్క ఉండేది. దానికి కొంగమాంసం తినాలని కోరిక. ఒక రోజున దానికి కొంగ కనబడ్డది. "కొంగ బావా, మా ఇంటికి రావా! నీకు చేపల పులుసుతో భోజనం పెడతా" అన్నది నక్క. కొంగ, నక్క మాటలు నమ్మింది. నక్క ఇంటికి పోయింది. నక్క కొంగను పట్టుకొని తినబోయింది. కొంగ ఎట్లనో తప్పించుకొని పారిపోయింది. కొంగ ఎట్లా తప్పించుకున్నది? ఊహించి రాయండి.


______________________________

______________________________

______________________________

______________________________

(ఆ) కోడి, కుక్క ఏం మాట్లాడుకుంటున్నవో రాయండి.



కుక్క ..........................................

..................................................

కోడి ..........................................

..................................................

కుక్క ..........................................

..................................................


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

# ఉపాయం

చదువు - ఆనందించు

బొమ్మలు చూసి కథ చెప్పండి.



SCERT TELANGANA

పాఠం

# 18. నాయనా... పులి



అనగనగా ఒక ఊరిలో
పెద్ద రైతు రాజయ్య
అతని కొడుకు లింగయ్య
అల్లరి పిలగాడయ్య


గొర్రెల మందల తోలుక
అయ్యతో అడవికి వచ్చె
బుద్ధులు చెప్పిన అయ్య
పులివస్తే పిలువమనె

నాయనా పులి వచ్చెనంటు
అయ్య నాట పట్టించె
ఒకటి కాదు రెండు కాదు
మూడుసార్లు అట్లచేసె

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



రాజయ్య కోపగించి
రుసరుసమని వెళ్ళిపోయె
రయ్యిమని పులి వచ్చి
గొర్రెపిల్ల నెత్తుకెళ్లె

వణుకుతు లబలబలాడుతు
అయ్యను దీనంగ పిలిచె
అబద్ధాలు ఆడనని
అప్పుడె మనసులో తలచె

SCERT TELANGANA

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) గేయకథను సొంత మాటల్లో చెప్పండి.

(ఇ) గొర్రెల మందల వంటి ఇతర మందల గురించి చెప్పండి.

(ఈ) ఈ గేయకథలో చివరకు లింగయ్య ఏమని అనుకున్నాడు?

## చదువడం

(అ) గేయం చదువండి, జతపరచండి.



| | |
|---|---|
| 1. రైతు | మంద |
| 2. గొర్రెల | అల్లరి పిలగాడు |
| 3. అబద్ధాలు | రాజయ్య |
| 4. అడవి | ఆడను |
| 5. లింగయ్య | పులి |



(ఆ) పాఠం చదువండి. కింది వాక్యాల్లో తప్పు (✗), ఒప్పు (✓) లను గుర్తించండి.

1. లింగయ్య రాజయ్య కొడుకు. ( )
2. గొర్రెల మందను కాపలా కాసినది రాజయ్య. ( )
3. పులివస్తే పిలువమని చెప్పింది లింగయ్య. ( )
4. మూడు సార్లు నాయనను పిలిచాడు. ( )
5. పులి గొర్రెపిల్లను తీసుకొని పోయింది. ( )

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఇ) కింది వాక్యాలు చదువండి. వరుస క్రమంలో రాయండి.

తల దువ్వుకోవాలి ........ ఉదా: పొద్దున్నే లేవాలి.

పొద్దున్నే లేవాలి ........

అన్నం తినాలి ........

ఉతికిన బట్టలు వేసుకోవాలి ........

పండ్లు తోముకోవాలి ........

సమయానికి బడికి పోవాలి ........

స్నానం చేయాలి ........



రాయండి

(అ) పాఠం చదువండి. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. లింగయ్య తండ్రిని ఎట్లా ఆట పట్టించాడు?

........

........

........


2. లింగయ్యలో మార్పు ఎట్లా వచ్చింది?

........

........

........

(ఆ) 'జంట' అంటే రెండు. ఇట్లా జంటగా ఉండే పదాలు రాయండి.



ఉదా: కండ్లు ........ ........ ........

........ ........ ........

SCERT TELANGANA

(ఇ) కింది బొమ్మ చూడండి. కొన్ని పదాలు రాయండి.




పై పదాలతో వాక్యాలు రాయండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

(ఈ) కింది వాటిలో దేనికి ఏదంటే భయమో రాయండి.

పిల్లి, ఎలుక, కప్ప, పాము, దొంగ,



ఉదా: పిల్లికి కుక్క అంటే భయం.



## సృజనాత్మకత

కింది బొమ్మలు చూడండి. కథ రాయండి.




ఒకరోజు కాకికి చాలా దాహం అయింది. నీటికోసం చూసింది. ఒకచోట ఒక ..........

పాఠం

# 19. తెలుగు నెలలు



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



**లింగమ్మ :** తాతా! రేపు మా పాఠశాలలో కథల పోటీ ఉన్నది. మంచి కథ చెప్పవా?

**తాత :** పోటీ దేనికమ్మా!

**రాజు :** ఉగాది పండుగ వస్తున్నది కదా! అందుకు.

**తాత :** అవునవును. చైత్రమాసం వస్తున్నది కదా!

**లింగమ్మ :** "చైత్రమాసం" అంటే ఏంది తాతా!? వచ్చేది మార్చి నెల కదా!

**తాత :** "మార్చి" ఇంగ్లీషు నెల. "చైత్రం" తెలుగు నెల.

**రాజు :** తెలుగు నెలలు కూడా ఉంటాయా?

**తాత :** ఇంగ్లీషు నెలల వలెనే తెలుగు నెలలు కూడా ఉంటాయి. అవి కూడా పన్నెండే! చైత్రం, వైశాఖం, జ్యేష్ఠం, ఆషాఢం, శ్రావణం, భాద్రపదం, ఆశ్వయుజం, కార్తికం, మార్గశిరం, పుష్యం, మాఘం, ఫాల్గుణం. ఉగాది పండుగ చైత్రమాసంలో వస్తున్నది.

**లింగమ్మ, రాజు :** బాగున్నాయి తాత, తెలుగు నెలల పేర్లు!

**తాత :** ఇవన్నీ మన క్యాలెండర్‌లో ఉంటాయి. ఆ నెలల్లో వచ్చే పండుగలు కూడా ఉంటాయి. చూసి తెలుసుకోండి.

**లింగమ్మ, రాజు :** సరే! తాత!

SCERT TELANGANA

## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలో పిల్లలు తాతను ఏం అడుగుతున్నారు?

(ఆ) బొమ్మలో ఇంకా ఏమేం ఉన్నాయి. వాటి గురించి చెప్పండి.

(ఇ) నీవైతే తాతను ఏమేం ప్రశ్నలు అడుగుతావు?

(ఈ) మీకు తెలిసిన ఇంగ్లీషు నెలల పేర్లు చెప్పండి?

(ఉ) నీవు ఏ నెలలో, ఏ తేదీన పుట్టావు?

## చదువండి

(అ) కింది తెలుగు నెలలకు ముందు వచ్చే నెలలు ఏవో పాఠం చదివి రాయండి.

1. ................................ వైశాఖం
2. ................................ భాద్రపదం
3. ................................ శ్రావణం
4. ................................ మార్గశిరం
5. ................................ చైత్రం



(ఆ) కింది తెలుగు నెలల తర్వాత వచ్చే నెలలు ఏవో పాఠం చదివి రాయండి.

1. చైత్రం ................................
2. జ్యేష్ఠం ................................
3. పుష్యం ................................
4. కార్తికం................................
5. ఫాల్గుణం ................................



(ఇ) కింద తెలిపిన విధంగా మరికొన్ని వాక్యాలు రాయండి.

1. చైత్రం - ఉగాది　　ఉగాది పండుగ చైత్రమాసంలో వస్తుంది.
2. ఆషాఢం - తొలి ఏకాదశి ________________
3. ఫాల్గుణం - హోళీ ________________
4. భాద్రపదం - వినాయకచవితి ________________
5. ఆశ్వయుజం - దసరా ________________


SCERT TELANGANA


(ఈ) కింది నెలల్లో తారుమారైన అక్షరాలు సరిచేసి రాయండి.



1. కం కా ర్తి ......................................
2. ఆ ఢం షా ......................................
3. శ్రా ణం వ ......................................
4. ష్యం పు ......................................
5. భా దం ద్ర ప ......................................

(ఉ) కింది కథ చదువండి. జింక ఎట్లా తప్పించుకున్నదో చెప్పండి.





ఒక అడవిలో ఒక పులి ఉన్నది.

అది జింకను తినాలనుకున్నది.

జింకను తరిమింది.

ఇంతలో సింహం వచ్చింది.

"జింకను నేను తింటా", అని సింహం అన్నది.

"నేను తింటా", అని పులి అన్నది.

రెండూ వాదించుకోవడం మొదలు పెట్టాయి.

అంతలో జింక పారిపోయింది.





## రాయండి

(అ) కింద తెలిపిన విధంగా తెలుగు నెలల పేర్లు రాయండి.

"ఆ" తో మొదలయ్యే తెలుగు నెలలు

1. ...............................

2 .................................

"చై" తో మొదలయ్యే తెలుగు నెల

1. ................................

"మా" తో మొదలయ్యే తెలుగు నెలలు

1. ...............................

2. ............................

"కా" తో మొదలయ్యే తెలుగు నెల

1. ................................

SCERT TELANGANA

(ఆ) గళ్ళలో దాగి ఉన్న తెలుగు నెలల పేర్లు రాయండి. తెలుగు నెలలలో నాలుగు నెలలు ఈ గళ్ళలో లేవు. వాటిని గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| శ్రా | ఆ | శ్వ | యు | జం |
| వ | షా | భా | మా | ఫా |
| ణం | ఢం | ద్ర | ర్గ | ల్గు |
| పు | జ్యే | ప | శి | ణం |
| ష్యం | ష్ఠం | దం | రం | భా |

1. ....................................
2. ....................................
3. ....................................
4. ....................................
5. ....................................
6. ....................................
7. ....................................
8. ....................................

(ఇ) క్యాలెండర్ చూసి ఏ నెలలో ఏ పండుగ వస్తుందో రాయండి.


| నెల పేరు | పండుగ పేరు |
|---|---|
| .............................. | .............................. |
| .............................. | .............................. |
| .............................. | .............................. |
| .............................. | .............................. |
| .............................. | .............................. |
| .............................. | .............................. |
| .............................. | .............................. |
| .............................. | .............................. |
| .............................. | .............................. |
| .............................. | .............................. |




SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఈ) కింది బొమ్మను చూడండి. పాప, అమ్మ ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి. రాయండి.



పాప : అమ్మా! ఉయ్యాలను బాగా ఊపు.

అమ్మ : ................................

పాప : ................................

అమ్మ ................................

పాప : ................................

అమ్మ ................................

SCERT TELANGANA

## సృజనాత్మకత

కింది బొమ్మను చూడండి. ఏమి జరుగుతున్నదో రాయండి.



.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# పరమానందయ్య శిష్యులు



## చదువు - ఆనందించు




పరమానందయ్య ఒక గురువు. ఆయనకు పన్నెండు మంది శిష్యులు. ఒకరోజు గురువుగారు ఊరికి పోవాలని అనుకున్నాడు. ఎద్దులబండిలో బయలుదేరాడు. శిష్యులు బండి వెనుక నడుస్తున్నారు. కింద ఏమైనా పడుతయేమో చూడండి, అన్నాడు గురువు. కొంతసేపటికి రాగిచెంబు కింద పడ్డది. శిష్యులు చూశారు. అంతే!

ఇంకొంతసేపటికి శాలువా కింద పడ్డది. శిష్యులు చూశారు. అంతే! గురువుకు కోపం వచ్చింది.

మొద్దుల్లారా! కింద పడ్డది బండిలో వేయాలని తెలియదా? ఈసారి ఏది కింద పడ్డా బండిలో వేయండి అన్నాడు. కొంచెంసేపటికి ఎద్దు పెండ వేసింది. శిష్యులు పెండ ఎత్తి బండిలో వేశారు. ఆ పెండ పోయి గురువు మీద పడ్డది. గురువుకు ఇంకా కోపం వచ్చింది.

ఆ తరువాత ఏం జరిగిందో చెప్పండి!



SCERT TELANGANA

పాఠం

# 20. శ్రీకృష్ణ శతకం

నీవే తల్లివి తండ్రివి
నీవే నాతోడు నీడ నీవే సఖుడౌ
నీవే గురుడవు దైవము
నీవే నా పతియు గతియు నిజముగ కృష్ణా!






నారాయణ! పరమేశ్వర
ధారాధర నీలదేహ! దానవ వైరీ!
క్షీరాబ్ధి శయన! యదుకుల
వీరా! ననుగావు కరుణ వెలయగ కృష్ణా!

హరియను రెండక్షరములు
హరియించును పాతకముల నంబుజనాభా!
హరి నీ నామ మహత్త్వము
హరిహరి పొగడంగ వశమె హరి శ్రీకృష్ణా!





బలమెవ్వడు కరిఁబ్రోవను
బలమెవ్వడు పాండుసుతుల భార్యను గావన్
బలమెవ్వడు సుగ్రీవుకు
బలమెవ్వడు నాకు నీవె బలమౌ కృష్ణా!

SCERT TELANGANA

దండమయా విశ్వంభర!
దండమయా పుండరీక దళనేత్ర! హరీ!
దండమయా కరుణానిధి!
దండమయా నీకు నెపుడు, దండము కృష్ణా!



నారాయణ! లక్ష్మీపతి!
నారాయణ! వాసుదేవ! నందకుమారా!
నారాయణ! నిను నమ్మితి
నారాయణ! నన్నుఁ బ్రోవు నగధర! కృష్ణా!



దిక్కెవ్వరు ప్రహ్లాదుకు
దిక్కెవ్వరు పాండుసుతుల దీనుల కెపుడున్
దిక్కెవ్వరయ్యహల్యకు
దిక్కెవ్వరు నీవె నాకు దిక్కువు కృష్ణా!





నీ నామము భవహరణము
నీ నామము సర్వ సౌఖ్యనిహవకరంబున్
నీ నామమమృత పూర్ణము
నీ నామము నే దలంతు నిత్యము కృష్ణా!

SCERT TELANGANA


## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని పద్యాలు రాగంతో పాడండి.

(ఆ) పాఠంలోని పద్యాలు నేర్చుకున్నారు కదా! ఇట్లాంటి పద్యాలు, పాటలు మీకు వస్తాయా? వాటిని పాడి వినిపించండి.

(ఇ) పాఠంలోని పద్యాలు ఎవరి గురించి ఉన్నవి?

(ఈ) శ్రీకృష్ణుడి గురించి మీకు ఏం తెలుసో చెప్పండి?



## చదువండి

(అ) పాఠం చదువండి. పాఠంలో కింది పదాలు ఏ ఏ పద్యాల్లో ఉన్నాయో గుర్తించండి. గీత గీయండి.

1. బలమెవ్వడు   2. దండమయా!   3. నారాయణ

4. దిక్కెవ్వరు ?   5. నీ నామము   6. హరీ!



(ఆ) కింది పద్యాన్ని తప్పులేకుండా చూసి రాయండి.

నీవే తల్లివి ....................................

..................................................

..................................................

.......................................కృష్ణా!

(ఇ) కింది పదాలు చదువండి. వాటిలోని ప్రాస పదాలు గుర్తించి రాయండి.

| | |
|---|---|
| చిన్న కొంగ | చిట్టి ఉడుత |
| రావి చెట్టు | వెన్న దొంగ |
| పచ్చి గడ్డి | వెండి కొండ |
| పొట్టి బుడుత | చిచ్చు బుడ్డి |
| మొండి బండ | బావి గట్టు |

| | |
|---|---|
| ఉదా: చిన్న - వెన్న | |
| మొండి-వెండి | |
| | |
| | |
| | |

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

(ఈ) పాఠంలోని పద్యాల ఆధారంగా ఖాళీలు పూరించండి.

1. నీవే నా పతియు గతియు ..................................

2. ధారాధర నీలదేహ .............................

3. హరి హరి ....................వశమె హరి శ్రీకృష్ణా!

4. దండమయా నీకు నెపుడు ...................కృష్ణా!

5. దిక్కెవ్వరు నీవె నాకు ...................... కృష్ణా!

6. ....................... నే దలంతు నిత్యము కృష్ణా!





**రాయండి**

(అ) కృష్ణుడికి ఉన్న పేర్లను రాయండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

______________ ______________ ______________

(ఆ) మీకు తెలిసిన మంచి పనుల గురించి రాయండి.

__________________________________________

__________________________________________

__________________________________________

__________________________________________

__________________________________________

SCERT TELANGANA

## సృజనాత్మకత

కింది బొమ్మకు రంగులు వేయండి.  దాని గురించి నోటు పుస్తకంలో రాయండి.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# పదాలు - అర్థాలు

## అ

అంబు - అంబువు, నీరు
అమృతము - దేవతల ఆహారము
అర్పించుట - సమర్పించుట

## ఆ

ఆరగించుట - తినుట

## ఉ

ఉత్సవం - పండుగ
ఉసికె - ఇసుక

## ఎ

ఎరుక - తెలియజేయుట

## ఏ

ఏలేటి - పాలించేటి

## ఒ

ఒడిసి పట్టుట - భద్రంగా పట్టుట

## క

కచ్చకాయ - గచ్చకాయలు
కరి - ఏనుగు
కరుణ - కనికరము, దయ
కల్వం - చిన్న రోలు
కీస - జేబు
కొప్పెర - స్నానం కొరకు నీళ్ళు కాచేది
కొచిప్ప - ఆలుచిప్ప (ఆల్చిప్ప)

## గ

గట్క - జొన్న అన్నం
గతి - తోవ, దిక్కు
గుమ్మి - ధాన్యం నిలువ చేసేది

## ఘ

ఘనం - గొప్ప

## చ

చిలుక్కొయ్య - బట్టలు వేలాడదీసేది
చెండు - బంతి
చెలక - సాగులో లేని పంటభూమి
చెలిమె - నీటి గుంట

## త

తలంచుట - అనుకొనుట, ఊహించుట
తవ్వ - ధాన్యం కొలిచేందుకు ఉపయోగించేది
తీరైన - చక్కనైన

## ద

దానవులు - రాక్షసులు
దిమ్మిస - నేలను గట్టిపరిచే పనిముట్టు
దీనంగా - జాలిగా
దొంతులు - ఒకదానిపై ఒకటి పెట్టుట
దొప్ప - ఆకుతో చేసిన గిన్నె

SCERT TELANGANA

## న

| | | |
|---|---|---|
| నందకుమారుడు | - | కృష్ణుడు |
| నక్షత్రాలు | - | చుక్కలు |
| నామము | - | పేరు |
| నిత్యము | - | ఎల్లప్పుడు |
| నీల దేహం | - | నల్లని శరీరం |
| నేత్రం | - | కన్ను |

## ప

| | | |
|---|---|---|
| పగ్గం | - | తాడు |
| పతి | - | ఏలినవాడు, భర్త |
| పబ్బతి | - | చేతులు జోడించడం |
| పాతకము | - | పాపము |
| పిన్నీసు | - | కాంట |
| పూర్ణము | - | నిండిన, సమస్తము |

## బ

| | | |
|---|---|---|
| బొక్కెన | - | బావిలోంచి నీళ్ళు తోడే సాధనం |
| బ్రోచు | - | కాపాడు |

## భ

| | | |
|---|---|---|
| భవము | - | పుట్టుక |

## మ

| | | |
|---|---|---|
| మత్తడి | - | అలుగు (చెరువు అలుగు) |
| మహత్వము | - | గొప్పతనము |
| మాను | - | చెట్టు |
| మాసం | - | నెల |
| మురుక్కులు | - | ఒక రకమైన పిండి వంట, మురుకులు |
| మెత్త | - | దిండు / టక్కె |
| మేదరి సిబ్బి | - | కంక బొంగుతో చేసిన కంచం |

## ర

| | | |
|---|---|---|
| రుసరుస | - | కోపం |

## ల

| | | |
|---|---|---|
| లగ్గం | - | పెండ్లి |
| లక్ష్మీపతి | - | విష్ణువు |

## వ

| | | |
|---|---|---|
| వాసుదేవుడు | - | కృష్ణుడు |
| విసుర్రాయి | - | గింజలు విసిరేది |
| వెలయగ | - | ప్రకాశించు, వెలయు |
| వేము | - | వేప |
| వైరి | - | శత్రువు |

## శ

| | | |
|---|---|---|
| శయనం | - | మంచం |
| శయనించు | - | పండుకొను, నిద్రపోవు |

## స

| | | |
|---|---|---|
| సంబురం | - | సంతోషం, ఆనందం |
| సఖుడు | - | స్నేహితుడు |
| సర్వ | - | చిన్న బిందె |
| సుతులు | - | కుమారులు |

## హ

| | | |
|---|---|---|
| హరణం | - | నశింపచేయడం |
| హరియించు | - | నశించు |

## క్ష

| | | |
|---|---|---|
| క్షీరాబ్ధి | - | పాల సముద్రము |


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA